17.1.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:3 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

జిమిందిరైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

జిమిందిరైతు

ఏజెంట్లు కావలెను

తమ స్వంత బాధ్యతపై జమిందిరైతు పత్రికను విక్రయించుటకు వెంకటగిరి, రాపూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, నార్తు రాజాపాళెం, ముచ్చిరెడ్డిపాళెంలలో డిపాజిట్టు చెల్లించగల ఏజెంట్లు కావలెను. వివరములకు

— మేనేజరు

మద్యం అనుమతికి గవర్నర్ తిరస్కృతి?

అయినా ఉపఎన్నికల ప్రచారం ప్రారంభమయ్యే లోపల ఆర్డినెన్స్ జారీకి చంద్రబాబు సిద్ధం!

మద్యపాన నిషేధం సడలింపు విషయంలో ముఖ్య మంత్రి, గవర్నర్‌ల మధ్య బేధాభిప్రాయాలు ఎదురయ్యే పరిస్థితి కన్పిస్తుంది. మద్యనిషేధం – గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌కు ప్రీతిపాత్రమైన విషయం. ఆ ఉద్యమ ప్రారంభం నాటినుంచి ఆయన దాని పట్ల ఆసక్తి ప్రదర్శిస్తూ వచ్చారు. రాజ్‌భవన్ వదలి, బయటకు వచ్చి మరీ ఉద్యమంలో పాలు పంచుకున్నారు. ప్రభుత్వం మద్యనిషేధ ఉత్తర్వు చేయక ముందే దాని ఆవశ్యకత గురించి బహిరంగ సభలలో మాట్లాడిన వారాయన. సోషలిస్ట్ సిద్ధాంతాల ప్రభావంతో రాజకీయాలలోకి వచ్చి, ఈనాటి వరకు వ్యక్తిగత శీలం, సౌశీల్యం పరిరక్షించు కొంటున్న విశిష్ట నాయకుడు – కృష్ణకాంత్. ఒక సామాజిక సంస్కరణగా, మహిళల బ్రతుకులలో వెలుగు దివ్వెగా తాను భావించే మద్య నిషేధాన్ని తన చేతులతోనే నీరుగార్చేందుకు సమ్మతించనని గవర్నర్ తేల్చి చెప్పినట్లు వినవస్తుంది. మద్య నిషేధం ఎత్తి వేయాలన్నా, సవరణలు చేయాలన్నా గవర్నర్ పేరుతోనే ఆర్డినెన్స్ జారీ కావలసి వుంటుంది. ప్రజలతో ఎన్నికైన, మెజారిటి కల్గిన ప్రభుత్వం చేసే నిర్ణయాన్ని తన వ్యక్తిగత ఇష్టాఇష్టాల ఆధారంగా తిరస్కరించే అధికారం రాజ్యాంగ పరంగా గవర్నర్‌కు లేదు. అటువంటి ప్రయత్నం చేస్తే అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుంది. అంతటి ఘర్షణ కోరుకునే వ్యక్తి కారాయన. అదే సమయంలో తన అభిప్రాయాలను దాచుకొనే పిరికితనమూ లేదు. అయితే గవర్నర్ చేత ముఖ్యమంత్రి బలవంతంగా సంతకం చేయించినా – అది గవర్నర్‌కు ఇష్టంలేని పని అన్న ప్రచారం జరిగితే చంద్రబాబు రాజకీయంగా చాలా నష్టపోతారు. అందువల్ల ఆయనకు నచ్చచెప్పి సమ్మతింప జేసే ప్రయత్నం చేస్తున్నారు. మద్య నిషేధం చాలా సున్నితమైన, సెన్సిటివ్ సమస్య. ఆచితూచి అడుగు వేయకుంటే రాజకీయ ఆత్మహత్యను ప్రేరేపిస్తుందది.

జాగ్రత్తగానే అయినప్పటికి – మద్యనిషేధం సడలింపు మాత్రం జరిగి తీరవల సిందేనన్న నిశ్చితా భిప్రాయం ముఖ్య మంత్రిలో కల్గినట్లుంది. ఆచరణలో విఫలమై పోయిన చట్టాన్ని పట్టుక వూగులాడి, ఆర్థికంగా ఇబ్బందులు పడడం వ్యర్థమన్నది ఆయన ఆలోచన. మొదట్లో కొంచెం ప్రతికూల పరిస్థితు లేర్పడినప్పటికి నచ్చచెప్తే ప్రజలు తనను అర్థం చేసుకొంటారనే ఆత్మవిశ్వాసం పుష్కలంగా వుందాయనలో! ఈ నిర్ణయం పట్ల ప్రజల ప్రతిస్పందనను తెలుసుకోవ డానికి, ప్రతిపక్షాల నోళ్లు మూయించ డానికి రానున్న ఉప ఎన్నికలను సాధనంగా వాడుకో జూస్తున్నారు ముఖ్య మంత్రి. ఉప ఎన్నికల ప్రచారం ప్రారంభమయ్యే లోపల ఆర్డినెన్స్ జారీ చేసి, ప్రచార సమయంలో ప్రజలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేయాలని; ఈ అంశంపైనే ప్రచారం సడిపితే – రేపు ఉప ఎన్నికలలో గెలుపు మద్య నిషేధం సడలింపుకు ప్రజల అంగీకారంగా చూపించాలని ఆయన పథకం రచించారు.

ఉప ఎన్నికలలో గెలుపు పట్ల చంద్ర బాబుకు చాలా నమ్మకం వుంది. ఆళ్లగడ్డలో పోటి కూడా లేనట్లే లెక్క. భూమా నాగిరెడ్డి రాజకీయ చొరవ్యాలను ఎదిరించి, ఓట్లేసే ధైర్యం ప్రజలకు; ఓట్లేయించే చాకచక్యం కాంగ్రెస్‌కు లేవు. గంగుల ప్రతాప్ రెడ్డి వున్నప్పటికి – ప్రభుత్వ వ్యతిరేకతతో, నాగిరెడ్డిని ప్రతిఘటిం చేంత యంత్రాంగం ఆయన వద్ద లేదు. ఆ నియోజక వర్గంలో నామినేషన్ వేసిన రోజే నాగిరెడ్డి సతీమణి శాసన సభ్యురాలిగా ఎన్నికైనట్లు లెక్క.

దర్శి కూడా ఇంచు మించు రిగ్గింగ్ ప్రభావిత నియోజక వర్గమే తప్ప – ప్రజలు స్వేచ్ఛగా ఓట్లేసే చోటు కాదు. శేషన్ రిటైర్ అయిన ఈ సమయంలో రిగ్గింగ్‌కు ఎన్నికల కమీషన్ చిక్కులు పెద్దగా ఎదురయ్యే అవకాశం లేదు. పోలీసుల పెట్టి, ఓట్లు గుద్దించే విద్యను పార్లమెంట్ ఎన్నికలలోనే బాగా వంట బట్టించుకొని వున్నారు ముఖ్య మంత్రి. అందువల్ల ఇక్కడా గెలుపు కష్టం కాబోదు. ఈ రెండు చోట్ల గెలిచినా చాలు – తన మద్య నిషేధం ఆర్డినెన్స్‌ను ప్రజలు సమర్థించారని చెప్పుకోవ డానికి.

విద్యుత్ ఛార్జీలు, సబ్సిడీ బియ్యం ధర పెంచిన తర్వాత కూడా రాష్ట్రంలో ఐదు నియోజక వర్గాలలో తెలుగు దేశం అభ్యర్థులను గెల్పించానని; ఆ విజయం వల్లనే ఆ సమస్యలు సమసిపోయాయని;

కొరవ 7 పేజీలో

కండ్లేరులో ఏడు కోట్ల దోపిడీకి ఏర్పాట్లన్నీ రెడీ?

ఆనం సంజీవరెడ్డిగారు తెలుగుదేశం ప్రభుత్వాన్ని అంతగా పొగడడానికి అసలు కారణమిదే!

నిద్రపొయ్యే వాడిని లేపవచ్చు; మెలుకువగా వుండేవాడ్ని పిలవ వచ్చు; కాని నిద్ర నటించే వాడిని మనమెంత తట్టినా "మెలుకువ" వస్తుందా? దినసరి అధ్యక్షులు ఆనం సంజీవరెడ్డి గారి సంగతీ అంతే! తెలియక తప్పు చేసేవారు - ఇది సరికాదయ్యా అంటే పరిదిద్దు కొంటారు; కాని తెలిసి తప్పు చేసే వారికి ఎంతటి హితబోధ వ్యర్థమే కదా? అందుకే ఆయనపై విమర్శలు దున్నపోతుపై జడివానతో సమమని గతవారం చెప్పింది!

దినసరి అధ్యక్షునిగా వుండి కాంగ్రెస్ పార్టి నిరసించిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రశంసించిన పాపానికి ఏ మాత్రం పశ్చాత్తాప పడడం లేదాయన. ఐనం ఫీ కొడుతున్నా సిగ్గన్నది తన పారిభాషిక పదకోశంలోనే లేని పదమన్నట్లు - ఇంకా ఇందిరా భవన్‌లో, కాంగ్రెస్ కార్యక్రమాలలో, కాంగ్రెస్ పెద్దగా పాల్గొంటూనే వున్నారాయన.

ఐనం ఫీత్కారాలి కాదు - స్వయానా తన సోదరుడు పెట్టిన చీవాట్లు కూడా సంజీవరెడ్డి గారిలో మార్పు తేలేదు. మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి - అయనకొక లేఖ వ్రాశారట. చాలా ఘాటుగా వున్నట్లుందది. జిల్లా రాజకీయాలలో రామనారాయణరెడ్డి దొక విశిష్ట శైలి; స్పెషల్ స్టైయిల్! ఆయన విగ్రహం పలె, అంతరంగమూ నిండు కుండ; తొణుకు, బెణుకు కన్పించవు; లోపలే ఆలోచన వుందో బయటకు తెలియదు; ఏ విషయంపైనైనా సంపూర్ణ అవగాహన, సమగ్ర అధ్యయనం ఆయన కలవాటు. బుచ్చినరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డిల తర్వాత - ఇటీవల కాలంలో - పార్టి పరంగా కాని, పరిపాలనా పరంగా కాని నిర్దుష్టమైన అభిప్రాయాలు, విషయ పరిజ్ఞానం కల్గిన రాజకీయ వాది జిల్లాలో ఆయనొక్కడే కన్పిస్తాడు. మరెవ్వరిలోనూ అంతటి సబ్జెక్ట్ డెప్త్ చూడలేము. అయితే ఏ అభిప్రాయాన్నయినా మనసనే ఇనప్పెట్టెలో భద్రంగా దాచి పెట్టుకోవడం రామనారాయణ తత్వం. ఆయన్నుంచి వార్తలు రాబట్టడం చాలా కష్టం - విలేఖరులు కాలికి పేస్తే, ఆయన వారి మెడకు వేసి, తప్పించు కొంటాడే తప్ప, తన లోపలున్న ఆలోచనలు బయట పెట్టడు. అందుకే విలేఖరులతో చాలా దూరంగా మసలుతూ వుంటాడు. ఎప్పుడో తప్ప వార్తల్లో కన్పడడు.

అటువంటి రామనారాయణ రెడ్డి దినసరి అధ్యక్షుడికి లేఖ వ్రాశాడంటే ఆశ్చర్య పడాల్సిన విషయమే. సంజీవరెడ్డి గారి రాజకీయ వ్యాపారాలు సగటు కాంగ్రెస్ వాదికి సైతం కడుపు మండించే రీతిలో వుండడంతో ; సంజీవరెడ్డి తీరు రాను రాను మరీ బరి తెగించినట్లు తయారు కావడంతో, ఆలోచన చేయగల్గిన వాడు కాబట్టి, పరిణామాలు వూహించగల మేధస్సు కల్గినవాడు కాబట్టి - రామనారాయణ రెడ్డి కూడా కోపం నిగ్రహించు కోలేకపోయి నట్లున్నాడు.

ఆ లేఖలో ఏ ముందో "అధికారికం"గా తెలియడం లేదు; నిజానికది పత్రికాఫీసులకని బయల్దేరిందట; కాని మధ్యలో ఎవరో కిడ్నాప్ చేసి, తమ పెట్టెలో దాచిపెట్టినట్లున్నారు. అందువల్ల అందులో ఏముందో అడిగితే ఎవరూ చెప్పడం లేదు; రామనారాయణ రెడ్డిని అడగ వలసిన అవసరమే లేదు - చిరునవ్వు తప్ప ఇంకొక సమాధానం రాదన్నది తెలిసిన సంగతే! పెట్టెలోపలి పొరల్లో, కవర్లో, మడతల మధ్య నుంచి కన్పించీ కన్పించనట్లున్న ఆ లేఖలోని సారాంశం ఇది-

"దినసరి అధ్యక్షుడిగా మీరు ప్రతి కాంగ్రెస్ వాది తలదించు కోవలసిన పరిస్థితి కల్పించారు. జన్మభూమి ఒక బోగస్ కార్యక్రమమని ప్రజలు తూడిండించు కొంటున్నారు; రాష్ట్ర కాంగ్రెస్ కమిటి దాని బహిష్కరణకు పిలుపిచ్చింది. మీరు మాత్రం అందులో పాల్గొనడమే కాకుండా, అది చాలా గొప్పదని ప్రశంసించారు. ఏ స్వలాభం కోసం మీరీ పని చేశారని ప్రశ్నించే హక్కు కార్యకర్తలకు వుంది. కలెక్టరేట్‌లో జరిగిన సభకు ఏ హోదాలో హాజరైనారు? మంత్రిని పొగిడారు? అని కూడా అడిగే హక్కు కాంగ్రెస్ వాదులకు వుంది. చంద్రబాబు ప్రభుత్వం రైతులపై పన్నుల భారం మోపినందుకు నిరసనగా జిల్లాలో కాంగ్రెస్ వాదులు ఒక ఉద్యమం నడిపితే - దానిలో కాంగ్రెస్ పార్టికి సంబంధం లేదని, రైతులెవ్వరూ అందులో పాల్గొన కూడదని ప్రకటన చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టి వద్దన్న కార్యక్రమానికి మీరు అండ ఇస్తున్నారు. ఇది రాజకీయ ద్రోహం. కాంగ్రెస్ వాదులందరికీ మీరు క్షమాపణ చెప్పాలి. ఏ "స్వలాభం" కోసం మీరీ పని చేస్తున్నారో బహిర్గతం చేయాలి" రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి మద్య నిషేధం ప్రవేశ పెట్టింది; తెలుగు దేశం ఎమ్మెల్యేలు ఇప్పుడు ఆ మద్య వ్యాపారం చేస్తున్నారు; కాని దినసరి అధ్యక్షుడుగా మీరేనాడూ అటువంటి ధోరణులను ప్రతిఘటించ లేదు. పైపెచ్చు ఆ ఎమ్మెల్యేలతో స్నేహం చేస్తున్నారు అని వ్రాశారు రామనారాయణ రెడ్డి గారు ఆ లేఖలో! దాని అసలు కాపీ దొరికి వుంటే -



ఎంతమాటు లాతలో–
ఇంతలేటు వయసులో?

అందులో ఆయన వాడిన భాష, వ్యక్తికరించిన ఆవేశం మరింత సమగ్రంగా అర్థమై వుండేవి. దొంగచాటున చూడవలసి రావడంతో ఆ విలేఖరికి ఇంతవరకే అర్థమైంది!

ఇందులో ఆయన వేసిన ప్రశ్నలు సహేతుకాలు; కాని సంజీవ రెడ్డి నుంచి మాత్రం వాటికి సమాధానాలు రావని నమ్మకంగా చెప్పవచ్చు.

అమెరికన్ మార్కెట్‌లో రిలయన్స్‌కు అమిత ఆదరణ

అమెరికన్ ఇన్వెస్టర్ల విశ్వాసం మూరగొనడంలో రిలయన్స్ సంస్థ చరిత్ర సృష్టించింది. వంద సంవత్సరాల తర్వాత తిరిగి చెల్లించే ఒప్పందంతో రిలయన్స్ కంపెనీ విడుదల చేసిన బాండ్ల ఇష్యూ 7 రెట్లు ఓవర్ సబ్‌స్క్రయిబ్ అయ్యింది. 100 మిలియన్ డాలర్లు (350 కోట్ల రూపాయలు) అడిగితే, 700 మిలయన్ డాలర్లు వచ్చి పడ్డాయి.

10.25 శాతం వడ్డీతో;

అసలు, వడ్డీ రెండింటినీ వందేళ్ల తర్వాత తిరిగి చెల్లించడం ఈ బాండ్ల ముద్దేశ్యం. వందేళ్లంటే ఎంత సుదీర్ఘ కాలమో చెప్పనవసరం లేదు. డబ్బు తీసుకొన్న వారు, కట్టినవారు కూడా అప్పటికి బ్రతికి వుండరు. వారి మనుమళ్లూ దాన్ని తిరిగి తీసుకో గలరను కోలేము. అప్పటి కెవరికి ఎవరో, ఈ కంపెనీలు వుంటాయో లేదో, వున్నా డబ్బుకు ఏపాటి విలువ వుంటుందో, ఈ కంపెనీలు ఆనాటికి ఇంతింత డబ్బు తిరిగి చెల్లించగల్గే పరిస్థితిలో వుంటాయో లేదో వూహించ లేము. అంత సుదీర్ఘ కాలం తర్వాత చెల్లింపుకు అమెరికన్ ఇన్వెస్టర్లను ఒప్పించ గల్గడం రిలయన్స్ అదృష్టం. తనకంటూ పాతికేళ్లు కూడా చరిత్రలేని చిన్న కంపెనీ ఇది. తన వయస్సుకు నాలుగు రెట్లు అదనంగా ప్రజల విశ్వాసం సంపాదించింది. ఇప్పటి వరకు నూరు సంవత్సరాల బాండ్లు జారీ చేసిన కంపెనీలు ప్రపంచ మంతా కలిసి కేవలం 22 మాత్రమే వున్నాయి. ఐబిఎం, కోకాకోల, వాల్టడిస్నీ వంటివి ఇవి. వీటిలో కొన్నింటికి వందేళ్ల చరిత్ర కూడా వుంది. వాటి సరసన నిలువ గల్గడం రిలయన్స్ కంపెనీకి పెద్ద ప్రతిష్ట.

ఇదే సమయంలో – 30 సంవత్సరాల తర్వాత వడ్డీ, అసలు చెల్లించే ఒప్పందం మీద మరొక 750 కోట్ల రూపాయలు దండింది – ఈ కంపెనీ – అమెరికన్ల నుంచి.

షేర్‌లోకం

ఎస్‌బిఐ, ఎల్‌ఐసి ఫండ్‌లకు నష్టాలు

ప్రతి సంవత్సరం – జనవరి నెల వచ్చిందంటే టాక్స్ సేవింగ్స్ స్కీంలు తామర తంపరగా వచ్చి పడుతుంటాయి. వివిధ బ్యాంకులు, ఎల్‌ఐసి, జిఐసి వంటి సంస్థలు ఈ విషయంలో ప్రజలను ఆకర్షించ డానికి ఎన్ని ప్రచారపు తిత్తులు ఎత్తుతుంటాయో చెప్పనే అవసరం లేదు. కానీ వాటికి ఆకర్షింపబడి డబ్బు కట్టిన వారు నష్టపోవడం తప్ప – లాభం చవిచూచి ఎరుగరు.

1989లో స్టేట్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్ – 'మాగ్నమ్ మంత్లీ స్కీం' అని విడుదల చేసింది. ఇది మొన్న డిసెంబరు నాటికి ముగిసింది. దానికి డబ్బు కట్టినప్పుడు ఒక్కొక్క యూనిట్ ముఖ విలువ రూ.100 లు; కాని ఇప్పుడు దాని నెట్ అసెట్ వాల్యూ కేవలం రూ.70లు. అంటే ఎనిమిదేళ్లు మన డబ్బు వారి వద్ద పెట్టుకొని అసలులో మూడవ వంతు తగ్గించి తిరిగి ఇస్తున్నా రన్నమాట. ఎల్‌ఐసి ధనవర్ష-3 స్కీం విషయంలోనూ ఇదే జరిగింది. ఇన్వెస్టర్లు బాగా నష్టపోయారు.

ఆదాయం పన్ను చట్టం 88 సెక్షన్ ప్రకారం – ఇటువంటి స్కీంలలో రూ.10 వేల వరకు పెట్టుబడి పెడితే ఆ మొత్తానికి పన్ను కట్టనవసరం లేదు. చాలా మంది ఉద్యోగులు పన్ను తప్పించు కోవడానికి ఈ మార్గమునుసరిస్తుంటారు. కాని, ఈ రీతిలో 3 నుంచి 4 వేలు నష్టపో తున్నారు. ఈ నష్టంతో పోలిస్తే ఆదాయం పన్ను కట్టడమే చవక.

మ్యూచువల్ ఫండ్‌లు - ఇతర దేశాలలో - స్వచ్ఛంగా షేర్ల వ్యాపారం చేసుకోగల్గిన స్థోమత, సమయం, విషయ పరిజ్ఞానం లేనివారికి ఎంతో వుపకరిస్తుంటాయి. కాని దురదృష్ట వశాత్తు మన దేశంలో అవి ఇంకా కుదుట పడలేదు. మోర్గన్ స్టాన్లీ వంటి విదేశీ సంస్థలు సైతం ఇన్వెస్టర్లను నిరాశ పరిచాయి.

నాకొక సింహం' కావాలి!

సింహం ఆయన కొక స్వప్నం! ఒక్క 'సింహం' కోసం ఆయన ఇంద్ర సింహాసనాన్ని సైతం కాల్తే తన్నేయగలడు. 'అబ్రకదబ్ర' అని ఆయన మంత్రదండం వూపితే స్టేజిపై ప్రత్యక్షం కాని వస్తువు లేదు ఒక్క సింహం తప్ప! ఆయన ప్రఖ్యాత ఇంద్రజాలికుడు కాంతిలాల్! ప్రస్తుతం గుజరాత్‌లో ఆయన బాదూసామ్రాట్! దేశవిదేశాలలో ఇప్పటి వరకూ ఆయన 16,700 మేజిక్ ప్రదర్శనలు యిచ్చారు. ఇంద్రజాలంలో బంతువులను వాడటం ఆయన ప్రత్యేకత! ఆయన వద్ద ఒక పెద్ద సింహం వుండేది. దానితో అద్భుతమైన ట్రిక్కులు ఎన్నో చేసేవాడు; సింహాన్ని స్టేజిపై మాయం చేయడం, కొండచిలువగా, కన్నెపిల్లగా మార్చడం వంటి ట్రిక్కులు ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకునేవి. 1992లో ఆ సింహం చనిపోయింది. దాని స్థానంలో కొత్త సింహాన్ని కొని ఉపయోగించ కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆయనకు అనుమతి ఇవ్వడం లేదు. ఆ అనుమతి కోసం సింహ విక్రముడై పోరాడుతున్నాడు కాంతిలాల్!

గోడలకు కాళ్ళొచ్చాయి

గోడలకు చెవులుంటాయి అనేది పాత సామెత. ఇప్పుడు గోడలకు చెవులేకాదు, నోళ్ళు వచ్చాయి - అయితే ఈ భాగ్యం భాగ్యనగరం గోడలకు మాత్రమే పరిమితం! ఇంటి యజమాని అనుమతి లేకుండా విప్లవ నినాదాలు, వ్యాపార ప్రకటనలు, వాల్‌పోస్టర్లతో తమను 'చెరచడానికి' వచ్చే వాళ్ళపై హైదరాబాద్ గోడలు ఇకపై దండెత్తి దాడి చేయడం ఖాయం! నిర్దేశిత స్థలాలలో తప్ప ఎక్కడ బడితే అక్కడ గోడలపై ప్రకటనలు చేయడం నేరమంటూ హైదరాబాద్ నగర కమిషనర్ కె. పన్వర్ ఇటీవల కొత్త ఆదేశాలు జారీ చేశారు, కఠిన శిక్షలు ఉంటాయి. పన్వర్ ఇటివల సూరత్ సందర్శించి వచ్చారు. అక్కడి పారిశుధ్య ప్రయోగాన్ని ఆంధ్రాలో ఆచరించడానికి ఆయన ఆతృత పడుతున్నారు.

నేటిభారతం

తిరుమూరు ...భాకర రెడ్డి

వ్యాపార నాటకాలు

అది కేరళలోని 'కోచి' పట్టణం. ఆరాత్రి ఆ పట్టణ ప్రజలకు వినోద విభావరి. బైబిల్ గాధ ఒక దాన్ని నాటకంగా ప్రదర్శిస్తున్నారు. ఆనాటకంలో దేవుడికి, ఆదేశపు రాజుకి మధ్య సమాచార వ్యవస్థ లేకుండా పోతుంది. అప్పుడు ఆ రాజు టవర్ ఆఫ్ బైబిల్ అనే పెద్ద కట్టడానికి పూనుకొంటాడు. ఈ సన్నివేశంలో నాటకం అసలు 'రంగు' బైటపడుతుంది. ఎస్కాటిల్ మొబైల్ ఫోన్స్ ఉండగా అలాంటి కట్టడాలతో పనిలేదంటూ హఠాత్తుగా ఒక కంపెనీ వ్యాపార ప్రకటన వెలువడుతుంది. జెరా! ఈ ప్రచార మహిమ అంటూ ప్రేక్షకులు ముక్కున వేలేసు కొంటారు. పెద్దపెద్ద కంపెనీలు తమ వస్తువుల ప్రచారం కోసం కేరళలోని నాటక రంగాన్ని బాగా వాడుకొంటున్నాయి. లక్షలు ఖర్చు చేసి బైబిల్, మహాభారతం తదితర పురాణ యితిహాస గాధలను నాటకాలుగా మార్పించి వాటి ద్వారా తమ వ్యాపార ప్రకటనలు గుప్పిస్తున్నారు. పి.ఎలీషా అనే ఇంగ్లీషు లెక్చరర్ స్థాపించి నడుపుతున్న 'లివింగ్ థియేటర్' ఈ విషయంలో లీడింగ్‌లో వుంది!

గాంధీ అస్థికలకు చెర విముక్తి

గత 47 సంవత్సరాలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కటక్ బ్రాంచిలో సేఫ్ డిపాజిట్ లాకర్లో దాచబడిన మహాత్మాగాంధీ 'అస్థికలను' జనవరి 12లేదిన కోర్టు ఉత్తర్వులతో బయటకు తీశారు! ఈ చితాభస్మాన్ని పోరాడి సాధించిన వ్యక్తి వేరెవరో కాదు - మహాత్మాగాంధీ మునిమనుమడు శ్రీ తుషార్ అరుణ్‌గాంధీ! జనవరి 30 లేదిన మహాత్ముని వర్ధంతి నాడు అలహాబాద్‌లోని త్రివేణి సంగమంలో వీటిని నిమజ్జనం చేస్తారు. ప్రధాని దేవెగౌడ, ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తుషార్ గాంధీ చెప్పారు. 37 ఏళ్ళ తుషార్ 100 కె.జీల బరువు గల స్థూలకాయుడు. అతని వృత్తి గ్రాఫిక్ డిజైనింగ్. అతను పెద్దగా సంపాదించడం లేదు. బ్యాంక్‌లో వుద్యోగం చేస్తున్న అతని భార్య సోనాల తన సంపాదనతో కుటుంబాన్ని ఎలాగో నెట్టుకొస్తున్నది. 'మహాత్మాగాంధీ మునిమనుమడు కావడం వాకొక వరమేకాని భారం కాదు' అనే తుషార్ - మహాత్మాగాంధీ స్మృతిని పదిలంగా వుంచడానికి నానా హంగామా

కొరవ 7 పేజీలో

దగా... మోసం...!

భారతీయ షేర్‌మార్కెట్‌కు ఎందుకీ శాపం?

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

షేర్ మార్కెట్‌లో పగటు ఇన్వెస్టర్లు మరొకసారి దారుణంగా మోసపోయారు; బ్రోకర్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ కలిసి వూహించ నంత దగా చేసేశాయి.

బొంబాయి స్టాక్ ఎక్ఛేంజిలో బుధ, గురు వారాలలో జరిగిన సంఘటనలు, సంభవించిన పరిణామాలు – భారతీయ షేర్ మార్కెట్ దుష్టగహాల బారి నుంచి ఇంకా బయట పడలేదన్న విషాన్ని చాటి చెప్పాయి.


ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ (హిందూ కాలదని అనుమానం) పుస్తట్లుండి మార్కెట్‌లో బ్యాచిప్ కంపెనీల షేర్లను లక్షల సంఖ్యలో కొనుగోలు చేయడం ప్రారంభించింది. దానితో 15 తేది బొంబాయి సెన్సెక్స్ [illegible] పెరిగింది. అది షేర్ల ధరలూ పెరిగాయి. గురువారం ఉదయం ఈ పెరుగుదల మరీ పిచ్చిగా వుండింది. ఇండెక్స్ ఒక దశలో 3800 పాయింట్లు దశకు చేరుకున్నది. దాని ఫలితంగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిలోని బిగ్రూపు షేర్లకూ డిమాండ్ వచ్చింది. 1000 కంపెనీలు ఇందులో లిస్ట్ అయి వుంటే – ఒక దశలో 700 కంపెనీలకు బయ్యర్లు తప్ప సెల్లర్లు లేని పరిస్థితి ఏర్పడింది. రెండువేల కోట్ల రూపాయల షేర్లు చేతులు మారాయి. షేర్ మార్కెట్‌కు మళ్ళీ పురుజ్జీవం వచ్చిందని, బూమ్ పరిస్థితు లేర్పడు తున్నాయని సగటు ఇన్వెస్టరు సంతోషపడే సమయంలో – పుస్తట్లుండి ఇండెక్స్ దారుణంగా పడిపోయింది. అందుకు కారణం పెద పెద మ్యూచ్యువల్ ఫండ్స్, షేర్లు విపరీతంగా కొని, ధరలు పెంచిన ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ, బ్రోకర్లు హఠాత్తుగా అమ్మకాలు సాగించడమే. సత్వర లాభాల కోసం వారు అమ్మకాలు చేయడంతో మళ్ళీ షేర్లు ధరలు పడిపోయాయి. ఇన్వెస్టర్ల చేతులు కాలిపోయాయి. గురువారం ఉదయానికి అమ్మేవాళ్లు లేరు; సాయంత్రానికి కొనేవాళ్లు కరువైనారు. రిలయన్స్ షేర్ ధర 264 నుంచి రూ.237 లకు; ఎస్‌బిఐ ధర 298 నుంచి రూ.268 లకు పడిపోయాయి. ఉదయం సంతోష పడిన ఇన్వెస్టర్లు, సాయంకాలానికి దిగులు పడిపోయారు.

ఈ పరిస్థితికి కారణం – దత్తా సామంత్ హత్య అని బ్రోకర్లు దిష్టిపెట్టడమే, అసలు నిజం దగా మాత్రమే. అందరూ కలిసి ఇన్వెస్టర్లను మోసం చేశారు.

షేర్ మార్కెట్‌లో హర్షద్ మెహతా పునఃప్రవేశం నిజమైంది. కోర్టు చిక్కులన్నింటినీ తప్పించుకొని, బినామి పేర్లతో షేర్ జూదం తిరిగి ప్రారంభించాడు బిగ్‌బుల్. దేశంలో కొన్ని వందల మంది బ్రోకర్లున్నప్పటికీ, హర్షద్ మెహతా ఒక్కడి ప్రవేశంతో మార్కెట్ తీరుతెన్నులే మారిపోతున్నాయి. అతడి ప్రతిభ, ప్రావీణ్యం అంత గొప్పవి. ఐదేళ్ల క్రితం - 1992లో హర్షద్ మెహతా ఒక్కడూ – ఇంత పెద్ద షేర్

కొరవ 11 పేజీలో

FABULOUS PRICE OFF
on ONIDA COLOUR T.Vs*



- 53 Cms. FST tinted Picture Tube.
- 50+1 AV Programme Selectors
- Cable ready tuner with **Hyper Band**
- Audio/Video status memory
- Audio output 60 W PMPO
- NTSC playback on PAL TV.

ONIDA MZ 21

★ Offer valid for TVE 21, MZ 21, MZNAV only.

M/s. SRIDEVI AGENCIES
Trunk Road, NELLORE. Ph : 24667

మంత్రులు మానవాతీతులా?

కేంద్ర మంత్రులపై అవినీతి సంబంధిత దర్యాప్తు లేవీ జరపకుండా సిబిఐకి ఆంక్షలు విధించి పెద్ద తప్పు చేశాడు ప్రధాని దేవగౌడ. తన అనుమతి లేకుండా తన ప్రభుత్వంలోని మంత్రులపై కాని, మాజీ మంత్రులపై కాని ఎటువంటి విచారణా జరపరాదని ఆయన సిబిఐ డైరక్టర్‌కు రహస్య ఉత్తర్వు చేశారట. అది ఎట్లనో బయటకు పొక్కింది; సుప్రీం కోర్టు దృష్టికి వెళ్లింది; దీనిలోని నిజానిజాలు తెలపమని న్యాయమూర్తులు ఆదేశించారు; దేవగౌడ ఇంకా దానిపై ప్రతిస్పందించ లేదు.

కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు 'పబ్లిక్ సర్వెంట్' అన్న నిర్వచనం క్రిందకు రారని; వారు ప్రజా ప్రతినిధులు కాబట్టి వారు చేసే నిర్ణయాలు, పనులపై అవినీతి నిరోధక చట్టం క్రింద విచారణ జరపడం ధర్మ సమ్మతం కాదని, వారి చర్యలను ప్రశ్నించే హక్కు పార్లమెంట్‌కు తప్ప న్యాయస్థానాలకు వుండరాదని ఒక వితండ వాదం లేవదీస్తున్నారు రాజకీయ నాదులు. తమ పాపాల చిట్టాలు ఒక్కొక్కటిగా వెలికి వచ్చి, తమలో కొందరికి కృష్ణ జన్మస్థానం సంప్రాప్తి స్తుండడంతో తమ వంతు ఎప్పుడొస్తుందన్న భయంతోనే వారీ తప్పుడు దారులు వెతుకుతున్నారు. ఈ దుష్ట మురాకు పెద్దదిక్కు దేవగౌడ. పత్రికలు మంత్రుల అవినీతిని పదేపదే వ్రాయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం ప్రతిష్ఠ దిగజారిపోతున్నదని తరచూ వాపోతున్నారాయన. మంత్రుల అవినీతి కథలు వ్రాయవద్దని జర్నలిస్టులను బ్రతిమలాడు కొంటున్నారు. ఆ వైఖరి ఫలితమే అయన సిబిఐకి జారీ చేసిన ఈ ఉత్తర్వు!

పరిపాలనకు బాధ్యులైన మంత్రులను కారణం లేకుండా, చీటికి మాటికి దర్యాప్తులతో వేధించడం వల్ల పరిపాలన అస్తవ్యస్తమై పోయే పరిస్థితి ఏర్పడు తుందన్నది ఆలోచించ వలసిన అభిప్రాయమే. పదవులలో వుండేవారు – ఏ నిర్ణయం తీసుకొంటే ఏ ప్రమాదమొనన్న భీతికి లోనైతే; ఏ నిర్ణయమూ తీసుకోలేని నిర్వీర్యత వారిని ఆవహిస్తుందన్నది నిజమే. అయితే ఆ సాకు చూసి మంత్రులను చట్టానికి అతీతులను చేయమాడడం న్యాయ విరుద్ధం. మన ఎమ్పీలు, మంత్రులు, ముఖ్య మంత్రులు ఎంతటి సచ్చరితులో గత రెండేళ్లుగా వెలికి వస్తున్న కుంభకోణాలు నిరూపిస్తున్నాయి. వందలు, వేల కోట్ల ప్రజాధనం తిని, ఆరగించు కోవడంలో వారెంతటి ఘనాపాటీలో ప్రజలకు బాగా అర్థమైంది. న్యాయస్థానం నడుం బిగించి, చెర్నాకోల తీసుకొని సిబిఐ వీపుపై వాతలు పెట్టినంత వరకు ఈ స్వాహాస్కాంల బండారాలు ఒక్కటీ బయట పడలేదు. ఈ నిజం కళ్లెదుట కన్పిస్తున్నా – ప్రధాని దేవగౌడ ఇంకా అవినీతికి అండగా నిలవాలని ప్రయత్నించడం గర్హనీయం.

సాంకేతికంగా ప్రజా ప్రతినిధి, పబ్లిక్ సర్వెంట్ అనే పదాలకు తేడాలు న్నప్పటికీ – ప్రజల దృష్టిలో అవి రెండూ ఒకదాని కొకటి పర్యాయ పదాలే. మంత్రుల పైన, ఎమ్పీల పైన చర్య తీసుకొనే అధికారం కేవలం పార్లమెంట్‌కు అప్పచెప్తే ఏమి జరుగుతుందో అందరికీ తెలుసు. సభాహక్కుల మసుగులో అవినీతి పరులు, లంచ గొండులు ఇష్టారాజ్యం చేస్తారు; మెజారిటీ అనే కవచం ధరించి ప్రజలను మరింత దోచుకుంటారు. నిజానికి మంత్రులు, ఎమ్పీలను చట్టం పరిధిలో ప్రత్యేక వ్యక్తులుగా పరిగణించి, వారి చిన్న తప్పులకూ పెద్ద శిక్ష వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టికి వుపకరి స్తుంది. సాధారణ నేరస్తుడు చేసే నేరం కంటే వీరి నేరాల వల్ల సమాజానికి జరిగే నష్టం ఎక్కువ; దాని ప్రభావమూ, పరిధి, పరిమాణము ఎక్కువ. అందుపల్ల రాజకీయ వాదులకు స్పెషల్ శిక్షలుండాలి.

సిబిఐ చేతులకు సంకెళ్లు వేయడానికి తాను చేసే ప్రతి ప్రయత్నాన్నీ – అవినీతి పరులను రక్షించ డానికి తాను పన్నే కుట్రగా ప్రజలు భావిస్తారని దేవగౌడ గ్రహించాలి. సాక్షాత్తు ఆయన శీలంపైనే ప్రజలకు నమ్మకం తక్కువ. కర్ణాటకలో ముఖ్య మంత్రిగా ఆయనెంతటి అవినీతికి పాల్పడింది, ఇప్పుడు ఆయన కుటుంబీకులు ఎన్ని రూపాలుగా దోచుకొంటున్నది ప్రజలకు తెలుసు. ఆ కథలన్నీ బయటకు వస్తాయనే భయంతోనే దేవగౌడ సిబిఐకి కళ్లెం వేయ చూస్తున్నా రన్నది వాస్తవం. కాని పాపం పండినప్పుడు ఈ పగ్గాలు, పలుపుతాళ్లు పనిచేయవు.

బీహార్ ముఖ్య మంత్రి లల్లూ ప్రసాద్ యాదవ్ విషయంలో సిబిఐ ఎన్ని ఇబ్బందు లెదుర్కొంటున్నదీ మనం చూస్తూనే వున్నాం. వెయ్యి కోట్ల ప్రజాధనం తిని జీర్ణం చేసుకున్న ఆ పెద్ద మనిషి – తననెవరూ ప్రశ్నించ డానికి లేదని, అరెస్ట్ చేయడానికి లేదని, ఛార్జిషీటు పెట్టకూడదని ఆగం చేస్తున్నాడు. క్రైం సినిమా విలన్ మాదిరి అల్లర్లు సృష్టిస్తున్నాడు. ఈ రకం చవకబారు రాజకీయ వాదులు మంత్రులుగా వున్న పరిస్థితులలో – వారి అవినీతిపై దర్యాప్తు జరప రాదనడం లంచగొండి తనం, దోపిడీ చట్ట సమ్మతమని చెప్పడమే అవుతుంది. అది ప్రజల శ్రేయస్సుకు భంగం. ఎవరూ హర్షించని నిర్ణయమది.

జనార్కుడు

17.1.47

పేజీలు:6 వెల:0-1-6

నిఆర్ కాలేజి విద్యార్థుల సమ్మె

ఐదివరలో విఆర్ కాలేజి విద్యార్థులు రిజెయి నయిన విద్యార్థుల కొరకు సమ్మె చేయడం, ఆ విషయంలో రాజీ పడడం జరిగింది.

ఈ మధ్య మరలా ఎక్స్‌పెల్ చేసిన ఆ ఇద్దరు విద్యార్థులకు చెరి 10 రూపాయల జరిమానా, చెరి ఆరు రోజులు సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపాలు ప్రకటించాడు. ఈ జరిగిన విషయాన్ని పర్యవర్తి అన్నారి, కమిటీ కార్యదర్శి ఎసి సుబ్బారెడ్డి గార్లకు విద్యార్థులు చెప్పుకొన్నారు. అన్నారి గారు వెళ్లి ప్రిన్సిపాలు గారితో మాట్లాడి విఫలు లయ్యారు. ఎసి సుబ్బారెడ్డి గారు సందిగ్ధంగా జవాబిచ్చారట.

కాలేజి గేట్లకు అడ్డంగా పడుకొన్న విద్యార్థులను ప్రిన్సిపాలు అరెస్ట్ చేయించారట. కాలేజి ప్రాంతమంతా పోలీసులతో నిండి యున్నది. రుప్యూటి కలక్టరు, సబ్ మేజిస్ట్రేటు గార్లు తిరుగు తున్నారు.

రాఘవయ్యగారు మోగములో భాగం

పార్లమెంటరీ సెక్రటరీ పెన్నెలకంటి రాఘవయ్య గారి మీద మరొక కొత్త నిందా వార్త వచ్చింది. తెల్లబోడు మైకా కంపెనీ విషయంలో పాత వారికి కొలు రద్దు జేయించి, కొత్త వారికి ఇప్పించేట్టున్నా, అందుకు రాఘవయ్య గారికి 0-2-0 బాగమిచ్చేటట్లు ఒక ఏర్పాటు జరిగింది.

ఆ రెండణాల భాగం రాఘవయ్య గారి అంతరంగిక మిత్రుడి మీద పెట్టదలచి అతన్ని అడుగగా అతను ఇష్టపడనట్లు, అబద్ధం చెప్పని ఒక మనిషి ద్వారా తెలుస్తున్నది. ఈ విషయంలో నిజానిజా లేమిటో రాఘవయ్యగారు బయట బడితే బాగుంటుంది. – సుబ్బయ్య

50 ఏళ్ళ క్రితం ఈ వారం

రాఘవయ్య – కమ్యూనిస్టులు

బ్రాంకు రోడ్డు గుడ్డల దుకాణం పద్ద రాఘవయ్యకు కమ్యూనిస్టులకు జరిగిన వివాద మప్పుడు మా ప్రతినిధి అక్కడి వున్నారు. అందులో రాఘవయ్య తప్పేమీ లేదు, కమ్యూనిస్టులదే తప్పు.

కవిహసనం

ధీరమస్ 17.11.46

తేదిన 100 బస్తాల సిమెంటును మున్సిపాలిటి దగ్గర చేబదులు తీసుకొన్నట్లు, ఇంత పరకూ ఇవ్వకపోవడం ఒక ఫిర్యాదు మంత్రుల

కొరవ 10 పేజీలో

సరస్వతీ సమాజాన్ని రక్షించండి!

1912లో మూలపేటలో అన్నదేవుల గోవింద రెడ్డి దానంతో సరస్వతీ సమాజం ఏర్పాటు చేయబడింది. ఈ గ్రంథాలయానికి ఆయనే స్థలం కూడ సమకూర్చి పెట్టారు. కాని ఈనాడు ఈ గ్రంథాలయం చుట్టుప్రక్కల దుర్గంధం రాజ్యమేలు తూంది. ఈ ప్రాంతంలో దురాక్రమణకు పూనుకొన్న తమిళ రిక్షా కార్మికులు ఈ మహోన్నత గ్రంథాలయాన్ని మరుగు దొడ్డిగా మార్చేస్తున్నారు. ఈ గ్రంథాలయాన్ని సంరక్షించ వలసిన బాధ్యత నగర పౌరులందరికీ వుంది. అందుకు పూనుకోవడం అత్యవసరం.

నెల్లూరు కె. విజయ

మంత్రి దిగజారుడు తనం!

టెంకాయ చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ గడ్డికని చెప్పి నట్లుంది తెలుగు దేశం నాయకుల తీరు! తుఫాను బాధితుల పేరుతో బియ్యాన్ని సేకరించి, అక్రమంగా తన ఇంట్లో దాచి పెట్టారు ఘనత వహించిన తెలుగు మంత్రి కోడెల శివప్రసాద్. విషయం బయటకు పొక్కడంతో బియ్యాన్ని అమ్మి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపను నిల్వ చేసినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్యాబినెట్ మంత్రి ఇంతగా దిగజారడం క్షమించరాని నేరం. చంద్రబాబు తనది నిజాయితీ ప్రభుత్వం అని చాటడం కాదు; మంత్రిని ఇంటికి పంపి దాన్ని నిరూపించాలి.

గూడూరు ఆవుల కొండయ్య

జన్మభూమి బోగస్

ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను తెలివిగా మోసం చేస్తున్నారు. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం సాధించిన ఫలితాలు అంతంత మాత్రమే. జన్మభూమి కార్యక్రమంలో చదువుకొనే పిల్లలను అనవసరంగా బలి పశువులు చేస్తున్నారు. మార్చి నెలలో పరీక్షలు పెట్టుకొని జన్మభూమికి అవసరమైన గ్రామ ప్రణాళికలు వీరు తయారు

జనవాణి

చేయగలరా? జన్మభూమి సందట్లో కాంప్లెక్స్ ఎరువుల ధరలు, నీటి తీరువా ధరలు పెంచి రైతుల నడుం విరగ్గొట్టారు. తెలుగు దేశం ప్రభుత్వం మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని ప్రజలు గ్రహించాలి.

నెల్లూరు పందిళ్ళపల్లి అరుణమ్మ

న్యాయ వ్యవస్థలో లొసుగులు!

ప్రపంచ ప్రజాస్వామిక వ్యవస్థలో మన దేశం ఏ దేశానికీ తీసిపోదు. ఈ వ్యవస్థలో న్యాయ వ్యవస్థకు ప్రత్యేక స్థానముంది. ఈ మధ్య కొన్ని విషయాల్లో న్యాయవ్యవస్థ తన సూపర్ పవర్ చూపింది. దేశ రాజకీయాలను తారుమారు చేసింది. ప్రజాతంత్రం పేరుతో ఎప్పటికీ చేయని వ్యాఖ్యలను ఈ మధ్య న్యాయమూర్తులు వివిధ విషయాలపై చేశారు. న్యాయవ్యవస్థ మూలంగానే ప్రజాస్వామ్య వ్యవస్థ బ్రతికి బట్టకట్టి వుందనే అభిప్రాయం ఏర్పడిందిప్పుడు ప్రజలలో! కాని నాయమూర్తుల ప్రమేయంతో జరిగిన భూసేకరణ కుంభకోణాలు బయట పడనంత వరకు అందరూ పెద్ద మనుషులే అన్నభావన కల్గిస్తున్నాయి. ఏది ఏమైనా దేశంలోని ప్రతి స్కామునూ బయట పెడుతున్న పత్రికలను అభినందించాలి.

నెల్లూరు వాస్తు రామచంద్ర

విద్యుత్‌బోర్డు ఛీటింగ్!

1996 ఆగస్టు నెలలో విద్యుత్ శాఖ, విద్యుత్ వినియోగ ఛార్జీలు పెంచింది. దీనితో పాటు ప్రతి వినియోగదారుడూ సగటున మూడుమాసాల కరెంట్ చార్జీలు అడ్వాన్సుగా డిపాజిట్‌గా చెల్లించాలని హుకుం జారీ చేసింది. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారోనని పలువురు హడావుడిగా ఈ ఛార్జీలు కట్టేసారు. ప్రజల్లో రేగిన ఆందోళన మూలంగా గృహ వినియోగ దారులు ఈ ఛార్జీలు చెల్లించక్కర లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు. ముందుగానే కట్టేసిన వారికి రాబోయే విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు చేస్తామన్నారు. ఆరు నెలలు గడిచినా విద్యుత్ బోర్డు ఈ సర్దుబాట్లు చేసిన పాపాన పోలేదు. అదేమంటే

కొరవ 10 పేజీలో

చక్కెర ఫ్యాక్టరీ దుమ్ము రోగాలతో చంపేట్లుంది!

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్యం వల్ల నెల్లూరు చుట్టు ప్రక్కల గ్రామాల్లో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఎక్కువై పోతున్నారని శాస్త్రవేత్త పి.వి. లావణ్యారావు చెప్పారు. 12తేది రంగనాయకుల పేట చిత్రకూటం వద్ద కోవూరు షుగర్ ఫ్యాక్టరీ, ఇటుక బట్టీల నుంచి వచ్చే కాలుష్యం అరికట్టాలని కోరుతూ మానవ హక్కుల సేవా సమాజ్ ఒకసభ నిర్వహించింది. సభలో న్యాయవాది సి.జి. కృష్ణారావు మాట్లాడుతూ కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ బోర్డు కలసి కాలుష్యాన్ని అరికట్టాలని; లేని పక్షంలో ప్రభుత్వం ఖర్చుతో ఫ్యాక్టరీ బాగు చేయించి అరఱ్ఱును ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి రాబట్టు కోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమస్యపై ఇరవైవేల మంది సంతకాలు సేకరించినట్లు మానవ హక్కుల సేవా సమాజ్ కార్యదర్శి డి. పెంచలయ్య చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్, నెల్లూరు, కోవూరు ఎమ్మెల్యేలు, ఎమ్పీని ముట్టడించి ఈ విషయమై కట్టుదిట్టమైన పోరాట ధోరణి ప్రదర్శించ నున్నట్లు వివరించారు. సభలో డాక్టర్ ఎం. సుదర్శనం, ఆడిటర్ పి. మధుసూదనరావు కూడా మాట్లాడారు.

రిజైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంటు రిజైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక 6తేది టౌన్‌హాలులో జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పి. జితేంద్రనాథ్ బాబు, అధ్యక్షుడిగా ఎం. ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.ఎ. ఖాదర్, పి.వి. కృష్ణారెడ్డి, బి.కె.వి. చలం, కార్యదర్శిగా పి. వెంకటసుబ్బయ్య,

నెల్లూరుసంగతులు

ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.ఎన్. రామానుజాచార్యులు, సంయుక్త కార్యదర్శులుగా కె.ఎన్. రంగస్వామి, పి. రంగనాయకి, టి. కామేశ్వరరావు, కోశాధికారిగా కె. గోపాలరెడ్డిలను ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా కె.వి. రామదుర్గయ్య, ఎన్. మల్లిఖార్జున, డి.వి. సుబ్బారావు, వి. సుబ్బారాయుడు, వి. పురుషోత్తం, ఎం.వి. చలం, పి. నాగయ్య, డి. సుబ్బరాయుడు, కె.వి. శేషగిరిరావు లను నియమించారు. ఎన్నికలను కె. విశ్వజ్ఞాచారి పర్యవేక్షించారు.

శారదా మాత జయంతి

నెల్లూరు శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శారదా మాత జన్మదినోత్సవం 1తేది మూలాపేట ధర్మరాజుల స్వామి ఆలయంలో జరిగింది. ఈ సందర్భంగా 800మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజైర్డ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కె. వెంకటపతి నాయుడు, సేవా సమితి కార్యదర్శి ఎస్.వి. నరసింహారావు, టి.ఎల్. నారాయణరావు, ఎస్వీ సాయికృష్ణారావు, చిన్న మాలకొండయ్య, ఎస్.గోపి తరితరులు పాల్గొన్నారు.

చర్మ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు రూరల్ లయన్స్ క్లబ్, సేవాప్రియ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం 19 తేది డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలలో జరుగుతుంది. ప్రఖ్యాతిగాంచిన చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ బి. నరసింహారావు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు రోగులను పరీక్షించి, మందులు ఉచితంగా ఇస్తారు.



ప్రొఫెసర్ నాయుడమ్మ అవార్డును కెవిఎస్ రావు నుంది అందుకొంటున్న అమెరికాలోని ఆంధ్ర శాస్త్రవేత్త ప్రొఫెసర్ డ్రోణంరాజు కృష్ణారావు; వెనుక – ఏడ్యుక్ సిఇ రంగనాథం, అవార్డు స్థాపకుడు డాక్టర్ ఏ. జగదీష్

సాంకేతిక విజ్ఞానం తోపాటు నిరుద్యోగమూ పెరుగుతూంది!

నెల్లూరులోని 'నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్ నేటివ్స్' సంస్థ ఈ యేడాది నాయుడమ్మ స్మారక అవార్డును ప్రొఫెసర్ డ్రోణంరాజు కృష్ణారావుకు సమర్పించింది. అవార్డు ప్రదానోత్సవ సభ 10తేది హోటల్ మురళికృష్ణ కాన్ఫరెన్స్ హాలులో ఎ.పి.ఎస్.ఇ.బి. చీఫ్ ఇంజనీర్ శ్రీ సి. రంగనాథం అధ్యక్షతన జరిగింది. అమెరికాలోని హూస్టన్‌లో 'ఫౌండేషన్ ఫర్ జెనిటిక్స్ రీసెర్చ్' సంస్థకు అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు ప్రొఫెసర్ కృష్ణారావు గారు; ఈ సభలో ఆయన చాలా నిజాయితీగా మాట్లాడారు. ఏ రంగంలోనైనా, కొత్తగా కనుగొన్న అంశంపై, దాన్నికనుగొన్న శాస్త్రజ్ఞునికి హక్కులు లభించాలి. ఇటువంటి హక్కు కొత్త అంశాలు కనుగొన్న వ్యక్తి ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను కాపాడు కొనేందుకు ఉపయోగ పడుతుంది. కాని కొన్ని దేశాలు, సంస్థలు ఈ విషయంలో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయి. భారతీయ శాస్త్రజ్ఞుడు ఆనంద చక్రవర్తి - తాను కనుక్కొన్న బయోటెక్నాలజీ అంశాలపై మేధో సంపత్తి హక్కు కోరితే అమెరికా ప్రభుత్వం తిరస్కరించింది. కాని అక్కడి సుప్రీంకోర్టు బోక్యం చేసుకొని అతని హక్కును రక్షించింది. ఆసియా, ఆఫ్రికాలలో దొరికే 'రౌవోల్వియాపర్ పెంటినా' అనే మూలిక ద్వారా బిపి కోసం మందు తయారు చేశారు; కాని ఈ మూలికను అభివృద్ధి చెందిన దేశాలు సేకరించి, వాటిపై వారే హక్కులు

కొరవ 12 పేజీలో

దేశానికి గర్వకారణమన్న అవార్డు అందుకున్నా నెల్లూరు గర్వపడడమే నాకు అన్నిటికన్నా మిన్న!

14వ అంతర్జాతీయ ఎన్ఆర్ఐ సదస్సులో

ప్రైడ్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ అవార్డు

స్వీకరించగల్గడం నన్నెంతో ఆహ్లాదపరిచింది.

20 సంవత్సరాలుగా ఆహార రంగంలో అకుంఠిత
నాణ్యతా ప్రమాణాల కట్టుబాటుతో నేను చేసిన కృషికి
ఇంత పెద్ద గుర్తింపు లభించడం ఎంతో ఆనందం!



ఎన్‌డి తివారి నుంచి అవార్డు స్వీకరిస్తున్న దృశ్యం

మేము, మా సంస్థలు దేశానికి ఇంకా చేయవలసిన సేవ ఎంతో వుందనీ వినమ్రంగా మనవి చేస్తున్నాము; దేశానికి గర్వకారణమన్న అవార్డు స్వీకరించినా నెల్లూరు గర్వపడే రీతిలో మన్ననలు పొందగలడమే నాకు మిన్న అని సవినయంగా విన్నవిస్తున్నాను. అందుకోసం చేసే కృషిలో మా అందరి అండ ఆకాంక్షిస్తున్నాను.

*ఈ ఆనంద సమయంలో
నన్నీ ఉన్నతికి తెచ్చిన
మా సంస్థల సిబ్బందికి;
నా ఉన్నతి నాకాంక్షించిన
హితులు, శ్రేయోభిలాషులకు;
నన్ను ప్రోత్సహించిన
స్నేహితులకు
కృతజ్ఞతాభివందనాలు*

కె.వి. రమణారెడ్డి
ప్రొప్రయిటర్

PLANTAIN LEAF
RESTAURANT CHAIN

ఆర్ఆర్ ప్లాంటైన్ లీఫ్ రెస్టారెంట్ చెయిన్
55/1, చర్చివీధి, బెంగుళూరు - 560 001, Tel: 5585250

మాటవినని అధికార్లపై మంత్రిగారి బదలీ ఖడ్గం!

తన అనుచరులను ఎక్సైజ్ స్టేషన్ లాకప్‌లో పెట్టి అవమానించిన సబ్ ఇన్స్‌స్పెక్టర్ల అంతు చూడాలని సాంకేతిక విద్యా మంత్రి శ్రీ పరసా రత్నం పంతం పట్టి వున్నారు. తాను సిఫార్సు చేస్తే సిఎం దగ్గర ఏ మాట తినాల్సి వస్తుందోనని భయపడి, బదలీల కోసం ఎమ్మెల్యేల సంతకాలు సేకరిస్తున్నా రాయన. గిద్దలూరు గ్రామంలో దొంగ సారా తయారు చేసిన

ఎసిని ఏమీ అనలేక ఎస్‌ఐలపై ప్రతాపం!

తెలుగు దేశం కార్యకర్తలను గూడూరు ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేయడం, మంత్రి రైట్ హ్యాండ్‌నని ఆ గ్రామ సర్పంచ్ శ్రీ కంభం వెంకట రమణారెడ్డి నానా రభస చేసి అరెస్ట్ కావడం గత వారం చదివారు కదా? ఈ కేసులో బెయిల్‌పై విడుదలైన అనుచరులు మంత్రి పరసా రత్నంను కలసి గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లోని సబ్ ఇన్స్‌స్పెక్టర్లు ఇబ్రహీం, బాబుసింగ్‌లను బదలీ చేసి పనిష్మెంట్ స్టేషన్లకు పంపకపోతే తాము తలెత్తుకో లేమని కన్నీళ్లు పెట్టుకొన్నారట. ఈ ఇన్‌స్పెక్టర్లపై గుర్రుగా ఉన్న మంత్రి పథకం ప్రకారం బదలీలు చేపట్టాలనే నిర్ణయానికి వచ్చారు. గూడూరు డివిజన్‌లోని ఎమ్మెల్యేందరి పద్ద సంతకాలు సేకరించుక రమ్మని రమణా రెడ్డిని ఆదేశించాడట. తొలుత మాజీ మంత్రి, గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ వద్దకు వెళ్లి తాను తయారు చేసిన అర్జీపై సంతకం పెట్టమని కోరాడట ఆయన. దేవాలయాల కమిటీల విషయంలో తొందరపడి సంతకం చేసినందుకు తనను హైకోర్టు మందలించిందని, మిగతా వారి వద్ద ఆపని కావించుకొని ఆ తర్వాత తన దగ్గరకు రమ్మని మంత్రి సలహా యిచ్చాడట. వెంకటగిరి ఎమ్మెల్యే రాజా యాచేంద్ర మాత్రం కళ్లుమూసుకొని ఈ అర్జీపై సంతకం పెట్టినట్లు తెలిసింది. రాపూరు ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి కూడా కసిగా సంతకం పెట్టారట. ఆయనకూ గూడూరు ఎక్సైజ్ సిబ్బందిపై కష్టం వుంది. తన అనుచరుల సంపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వమని తాను చెప్పినా, వినడం లేదని ఆయన కోపం. ఈ రెండు సంతకాలతో మళ్లీ వెంకట రమణారెడ్డి బల్లి పద్దకు వెళ్లాడు కాని, ఆయన తాను శబరిమలై నుంచి

కొరవ 11 పేజీలో



గూడూరు యువసింహం – గిరి సురేంద్రనాథ్‌ను సత్కరిస్తున్న మంత్రి పరసా రత్నం; మధ్యలో ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి

కానిస్టేబిల్‌ను నడిరోడ్డో తన్నినా డిఎస్‌పికి రోషం రాదా?

డిఎస్పి కులాభి మానం ప్రదర్శించడం వల్ల ఆత్మకూరులో పోలీసు పరువు మంట గలిసి పోయింది. భోగి పండుగ రోజు ఆత్మకూరులో గొడవలు జరగకుండా పోలీసు బీట్ ఏర్పాటు చేశారు. పాత సినిమా హాల్ సెంటర్‌లో కొందరు దళిత యువకులు బక బంగారు అంగడి ముందున్న పందిరి కూలదోసి తగల బెట్టారు. అది చూసిన విశ్వం అనే కానిస్టేబిల్ ఇటువంటి తప్పు మరొకటి చేస్తే చూస్తూ ఊరుకొనేది లేదని వారికి వార్నింగ్ ఇచ్చాడు. దీనితో రెచ్చిపోయిన దళిత యువకులు ఆ కానిస్టేబిల్‌ను నడిరోడ్డున క్రింద పడేసిఇష్టం వచ్చినట్లు కొట్టారు. నడిబజారులో పోలీసును కొట్టిన ఈ అల్లరి మూకపై అనుచరులు కేసునమోదు చేయనివ్వ కుండా తాను సర్దుబాటు చేస్తానని డిఎస్‌పి కానిస్టేబుల్‌తో చెప్పేసరికి అతనికి దిక్కుతోచ లేదు. పోలీసు పరువు కన్నా కులాభిమానం మిన్నా డిఎస్‌పి గారూ?

అతిసారం భయం

గూడూరు 26 వార్డులోని ప్రజలు అతిసార వ్యాధి భయంతో గడగడ లాడి పోతున్నారు. వార్డులోని బిలాల్ మసీదు ప్రాంతంలో పందుల సంచారం ఎక్కువగా ఉంది, అపరి శుభ్రత తాండ విస్తోంది. పోలమ్మ అనే మహిళ అతిసారా సోకి మరణించడం; మరి కొంత మంది వ్యాధి గ్రస్తులు

పోలీసధికారులింత హీనంగా రాజకీయ దాస్యం చేయడం పరువు తక్కువకాదా?

కావడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు పరిశుభ్రతను ఆశిస్తున్నారు. మునిసిపల్ హెల్త్ శాఖ కుంభకర్ణ నిద్ర నుంచి మేల్కొని ఈ ప్రాంత పరిశుభ్రత చర్యలు చేపట్ట వలసిన అవసరం ఎంతైనా వుంది.

వైభవంగా మకరజ్యోతి ఉత్సవం!

తుమ్మగుంటలో పూర్ణ, పుష్కలా దేవీ సమేతంగా వెలసి వున్న అయ్యప్ప స్వామి మకరజ్యోతి ఉత్సవం 14 తేది వైభవంగా జరిగింది. ఎన్నడూ లేనంతంగా వేలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం మకర జ్యోతి దర్శన సందర్భంగా ఈ ప్రాంతమంతా శరణ ఘోషతో మారుమ్రోగింది. వినాయక, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం జరిపారు. కార్యక్రమంలో లోటుపాట్లు లేకుండా ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ వై. రాధాకృష్ణా రెడ్డి జాగ్రత్తలు తీసుకొన్నారు.

వెంకటగిరి సేవాసమితి

వెంకటగిరిలో ఇటీవల సేవాసమితి అనే ప్రజాహిత సంస్థను ఏర్పాటు చేశారు. న్యాయవాది పి. సత్యనారాయణ బెట్టి అధ్యక్షులు గాను, యువజన కాంగ్రెస్ నాయకుడు వి. కరుణాకర్ కార్యదర్శిగాను పని చేస్తున్నారు. వివిధ పార్టీల కార్యకర్తలు సభ్యులుగా ఉన్న ఈ సేవాసమితి తుఫాను బాధితుల సహాయార్థం 10 వేల రూపాయల విరాళాలను సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధికి పంపింది. ప్రతి ఆదివారం సేవాసమితి సమావేశమై వెంకటగిరి ప్రాంతాభివృద్ధికి వివిధ కార్యక్రమాలను రూపొందిస్తున్నది.

బండిచక్రాల క్రిందపడి బాలుని మృతి!

తోటపల్లి గూడూరు మండలం అనంతపురం గ్రామంలో భోగిపండుగ నాడు విషాదం అలుముకొంది. కొత్త బట్టలు ధరించి వాకిట ముందు నిలిచి వున్న ఒక ఐదేళ్ల పిల్లవాడిపై అటుపోతున్న ఎద్దుల బండి చక్రం ఎక్కినింది. పిల్లవాడు అక్కడికక్కడే చనిపోవడంతో గ్రామంలో పండుగ కళ మటుమాయమై పోయింది.

గూడూరులో ఉచిత వైద్య శిబిరం

ఇందుకూరు పెట మండలం గూడూరులో 11 తేది ఉచిత వైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని మాజీ శాసన సభ్యుడు నివి శేషారెడ్డి ప్రారంభించారు. నెల్లూరు అమెరికన్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ జయరాజ్ నేతృత్వంలోని వైద్యబృందం రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంచి పెట్టారు.



జన్మభూమి కార్యక్రమంలో గోడంకు సున్నం వేస్తున్న డికె కాలేజి విద్యార్థినులు; కెక్చరర్లు బండి సుమిత్ర గోపాలరెడ్డి, కె. దేవీప్రసాద్

పంటకాలువలు మీరే శ్రమదానం చేసుకోండి!

రైతులంతా సమష్టిగా వుండి, తమ పంట కాలువల పనులు తామే చేసుకుంటేనే సకాలంలో పంట పొలాలకు నీరు అందు తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివరావు చెప్పారు. 9 తేది కోవూరులో 2వ పంటకు నీరు విడుదల చేసే విషయమై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని రైతులకు సూచన లిచ్చా రాయన. అల్లూరు, ఆత్మకూరు, బుచ్చి, దుప్పూరు గ్రామ రైతులు శ్రమదానంతో తమ పంట కాలువలు బాగు చేసుకోవడం పట్ల కలెక్టర్ అసందాన్ని వ్యక్త పరిచారు. రైతులు తమ పనులు తామే చేసుకోవడం వల్ల కాంట్రాక్టర్లు, దళారీ వ్యవస్థ అంతరించి పోతుందన్నారు. ఇక ప్రతి సంవత్సరం రెండవ పంటకు నీరిచ్చే సమావేశం తప్పకుండా ఏర్పాటు చేయడంతో పాటు, రొటేషన్ పద్ధతిలో రైతుల పొలాలకు నీరు పరఫరా చేయడం జరుగు తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులు ఎకరానికి 50 నుంచి 100 రూపాయలు ఖర్చు పెట్ట గలిగితే కాలువలు చక్కగా ఉంటాయని, రైతులు ఈ విషయంలో ముందుకు రావాలన్నారు. సమావేశంలో అల్లూరు ఎమ్మెల్యే జక్కా వెంకయ్య, సోమశిల ఎస్ఇ వసంత మాధవ రావు, ఇరిగేషన్

జిల్లావార్తలు

శాఖ ఎస్ఇ నాగరాజు ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బస్సు క్రిందపడి వృద్ధుని మరణం

శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన జి. వెంకటసుబ్బయ్య (62) వెంకటగిరిలో టౌన్‌బస్సు క్రింద పడి ఇటీవల మరణించాడు. రైల్వేస్టేషన్ వద్ద రోడ్డుదాటు తుండగా, అడ్డుగుపు లేకుండా వస్తుండిన టౌన్‌బస్సు వృద్ధుని పొట్టన పెట్టుకొంది. రవాణా శాఖాధికారులు వెంకటగిరి టౌన్ బస్సుల నడతనే పట్టించు కోరు. కారణం మామూళ్లేనా?

బంగారు దుకాణంలో నగల చోరీ

వెంకటగిరి బజారు వీధిలోని వై. సత్యనారాయణకు చెందిన కుదువ బంగారు నగల దుకాణంలో ఇటీవల చోరీ జరిగింది. దొంగలు రెండున్నర లక్షల విలువ జేసే బంగారు, వెండి వస్తువులు పట్టుకెళ్లారు. దుకాణం తలుపులు పగులకొట్టి ఈ దొంగ తనానికి పాల్పడ్డారు దుండగులు. ఈ దొంగతనం వెంకటగిరి ప్రాంతంలో చర్చనీయాంశమైంది. పోలీసు దర్యాప్తు కొనసాగుతుంది.



జర్నలిస్ట్‌ల శిక్షణా శిబిరంలో – విశాలాంధ్ర సంపాదకుడు రాఘవాచారి, ఎస్‌పి పూర్ణచంద్రరావు, మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి, ఆంధ్రభూమి రిపోర్టర్ రహీం, విలేఖరుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎ. ఆంజనేయులు

నెల్లూరు వుబుసుపోకుర్లు

విలేకరి

గవర్నర్ పర్యటన

రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ 28తేది నెల్లూరు వస్తున్నారు. విద్యానగర్‌లో కొన్ని కాలేజి భవనాల ప్రారంభోత్సవం ఆయన కార్యక్రమం. ఎటూ జిల్లాకు వస్తున్నారు కాబట్టి, పౌర సన్మానం జరిపించడానికి ఆహ్వానం పంపారు మునిసిపల్ ఛేర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి; పౌర సన్మానంగా కాకుండా, వెంకటేశ్వర పురంలో జాకీర్ హుస్సేన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వస్తానని అంగీకారం తెల్పారు గవర్నర్ గారు. 28తేది జరుగుతుందా సభ. జిల్లా మంత్రులతో పాటు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి కూడా ఈ సభలో పాల్గొంటారు.

జాకీర్ హుసేన్ విగ్రహం వెంకటేశ్వరపురం కూడలిలో స్థాపించాలనే నిర్ణయం ఎప్పుడో ఎడెనిమిదేళ్ళ క్రింద చేశారు. విగ్రహం రెడీ అయికూడా రెండేళ్లు గడిచింది. దానికి ఇప్పుడు మోక్షం లభించింది.

ఐదు శాఖల మంత్రి

ఐదు శాఖల మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి 18తేది నెల్లూరు వస్తున్నారు. అది ఎన్టీఆర్ వర్ధంతి దినం. తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శాంపుల్‌గా ఒక సభ జరిపి స్మరిస్తారు. తతిమా కార్యక్రమాలింకా ఖరారు కాలేదు.

ఎన్టీఆర్ బ్రతికి వున్నప్పుడు ఆయన పుట్టినరోజే పార్టీకి మహానాడు; చనిపోయి ఏడాది కూడా గడవక ముందే - ఆయన స్మరణ ఒక మొక్కుబడి అయిపోయింది. రాజకీయాలలో వర్తమానానికి తప్ప, గతానికి విలువ వుండదని వూరకే అన్నారా?

మాంసం మార్కెట్‌కు మోక్షం సిద్ధించింది!

నెల్లూరు పెద్ద బజారులోని చేపలు, మాంసం మార్కెట్‌ను ఆధునికంగా తీర్చి దిద్దేందుకు వున్న అడ్డంకులన్నీ తొలగి పోయాయి.

మార్కెట్ స్థానంలో అత్యంతాధునిక కబేళా, కోల్డ్ స్టోరేజి, షాపింగ్ కాంప్లెక్స్ వంటిని నిర్మించడానికి శ్రీ జె.కె.రెడ్డి ఎమ్మెల్యేగా వున్నప్పుడు ప్రయత్నం మొదలైంది. ఇటువంటి స్కీం ఎక్కడో వుందని పసిగట్టి, వెతుక్కుంటూ ఢిల్లీ వరకు వెళ్లి, అక్కడి అధికారులను మెప్పించి, ఒప్పించి, సాధించి తెచ్చారాయన. ఒకటిన్నర కోటి నిధులు మంజూరు చేయించారు. ఇటువంటి ఆధునిక కబేళాలు సాధారణంగా పెద్ద సిటీలకు వెళ్తుంటాయి. నెల్లూరు వంటి చిన్న టౌన్‌కు అది వచ్చిందంటే జెకె రెడ్డి కృషే కారణం. ఢిల్లీ అధికారులకు నెల్లూరు గురించి గొప్పగా చెప్పి, మస్కాకొట్టి మంజూరు చేయించారాయన దాన్ని; తను వున్నప్పుడే శంకుస్థాపన చేయించి వుంటే కష్టపడి నందుకు పేరైనా శాశ్వతంగా నిల్చి వుండేది.

ఆ అదృష్టం రమేష్‌రెడ్డికి, వివేకానంద రెడ్డికి దక్కింది. వారిద్దరూ కలిసి ఆ మధ్య చంద్రబాబు నెల్లూరు వచ్చినప్పుడు దీనికి శంకుస్థాపన చేయించారు. కానీ ప్లాన్‌ల విషయంలో పేచీ వచ్చి నిర్మాణం పని పెండింగ్‌లో పడిపోయింది. వివేకానందరెడ్డి ఆ అడ్డంకి కూడా తొలగింప జేశారు. ఇక కట్టుబడి ముందుకు కదులుతుంది.

ఇందులో 198 అంగళ్లు వస్తాయి; ఆధునిక కబేళా, కోల్డ్ స్టోరేజి వుంటాయి; వ్యర్థ పదార్థాలను ప్రాసెస్ చేసి పశువుల మేతగా మార్చే కర్మాగారమూ నెలకొల్పుతారు. ఇన్నాళ్లకైనా దీనికి మోక్షం వచ్చినందుకు సంతోషిద్దాం!

బ్లడ్ బ్యాంక్‌కు డేగా సోదరుల విరాళం

స్వర్గీయ డేగా సుందరరామిరెడ్డి స్మారకంగా ఆయన తనయులు - డేగా దయాకర్ రెడ్డి, డేగా శ్రీనివాసులు రెడ్డి – నెల్లూరులోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు లక్ష రూపాయల విరాళం సమర్పించారు. డేగా కుటుంబం నుంచి మొట్టమొదటి సారిగా జరిగిన సార్థక దానం ఇది. ఆ అన్నదమ్ములిద్దరినీ అందుకు అభినందించాలి.

బ్లడ్ బ్యాంక్ నిర్మాణం, నిర్వహణ డాక్టర్ ఎవిఎస్ సుబ్రహ్మణ్యం గారికి ఒక తపస్సు వలె పరిణమించాయి. ఎప్పుడూ అదే ధ్యాస ఆయనకు; ప్రాక్టీసు కూడా వదిలిపెట్టి బ్లడ్ బ్యాంక్ పనుల్లోనే తిరుగుతుంటారు. ఆయనంత పట్టుపట్టి పనిచేయబట్టే అదంత సమగ్రంగా రూపొందింది. అందరు దాతలు ఉదారంగా విరాళాలిచ్చారు. నెల్లూరుకు ఎంతో ప్రతిష్ట తెచ్చే, పౌరులకు ప్రాణ దానం చేసే మానవీయ సంస్థ ఇది. జిల్లాలోని తతిమా సంపన్నులూ తలా ఒక చేయి వేసి సహాయం అందించడం బాగుంటుంది.

కల్తీ సారాకు మరిద్దరి బలి

జిల్లాలో కల్తీసారా చావులు నిత్యకృత్యంగా జరిగి పోతున్నాయి. గతవారం విడవలూరు మండలంలో ఇద్దరు చచ్చారు; ఈ వారం

మంచి మిత్రుడ్ని కోల్పోయాం!

రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ ఎం. చంద్రశేఖరయ్య మరణం అత్యంత విషాద కరమైనది. 12తేది ఉదయం హైదరాబాద్‌లో తీవ్రమైన గుండె పోటుతో కన్ను మూశారాయన. 11తేది సాయంత్రం నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు రైలెక్కారు. ఉదయం ఇల్లు చేరే వరకు మామూలుగానే వుండినారు. ఆఫీసుకని రెడీ అయ్యే సమయంలో వున్నట్లుండి గుండెపోటు వచ్చింది. అప్పటి కప్పుడు ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం కల్గలేదు.

చంద్రశేఖరయ్యది ఉజ్వలమైన అధికారిక జీవితం. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ)గా సర్వీసులో చేరారాయన. చిత్తూరు, కడప, నెల్లూరులలో డిపిఆర్ఓగా పనిచేశారు. నెల్లూరు నుంచి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రమోషన్‌పై ఒంగోలు వెళ్లారు. అదెంతటి శుభముహూర్తమో గాని, అప్పటి నుంచి అధికార పరమపద సోపాన పటంలో అన్నీ నిచ్చెనలే లభించాయనకు. కన్నుమూసి తెరిచే సోపల మెట్టు మెట్టుగా ప్రమోషన్లు పొంది రాష్ట్ర డైరెక్టర్ అయిపోయారు.

చంద్ర శేఖరయ్యది కంప్యూటర్ వంటి బ్రెయిన్. కొన్ని పండల మంది రాజకీయ వాదుల చరిత్ర కంఠోపాఠంగా వుండేది. ఎక్కడ పనిచేసినా, అక్కడి కీలకమైన వ్యక్తులెవరో పసిగట్టి వారికి ఆప్తులుగా మారిపోయేవారు. వారికి అన్ని విధాలా వుపయోగ పడేవారు. జాయింట్ డైరెక్టర్ స్థాయిలో వున్నప్పుడు -



శ్రీకాకుళం వెళ్లి అక్కడి జిల్లా పరిపాలన సమస్తం తన గుప్పెట్లో పెట్టుకొన్న చాకచక్యం ఆయనది. ఐఎఎస్ అధికారులు నిర్వహించే డిపిఆర్ఓ పిడి పదవి, జిల్లా పరిషత్ డిడిఓ పదవి తాను నిర్వహించాడు. కొంత కాలం జాయింట్ కలెక్టర్ ఇన్‌ఛార్జిగా కూడా వ్యవహరించాడు. ఆయనక్కడి నుంచి బదిలీపై వస్తుంటే - శ్రీకాకుళం రాజకీయ వాదులు బదిలీ నిలపడం కోసం పెద్ద ఆగమే చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో అత్యంత అప్రధానమైనది సమాచార శాఖ; కాని డిపిఆర్ఓ వంటి చిన్న పదవిలో వుండి - కలెక్టర్లను దబాయించే దర్పం ప్రదర్శించేవాడు; తనే హోస్టల్ వున్నా దానికి హుందా తనం చేకూర్చేవాడు. స్నేహానికి ప్రాణం పెట్టడం చంద్రశేఖరయ్య నైజం. ఆయన లక్ష్యం ఒక్కొక్కసారి శృతిమించి వెగటు కల్పించినా - ఒకసారి పరిచయమైనవారెవరూ ఆయన్ను జీవితంలో మర్చి పోగల్లేవారు కారు.

చంద్ర శేఖరయ్య బుచ్చి స్వగ్రామస్తుడు; ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు వున్నారు. జమీన్‌రైతు పత్రిక అంటే చంద్రశేఖరయ్యకు పిచ్చి ప్రేమ. ఒక్కవారం పోస్ట్‌లో మిస్ అయినా ఫోన్ చేసి మరీ తెప్పించుకొనేవారు. జమీన్‌రైతు ఒక అభిమాన పాఠకుడిని, మంచి మిత్రుడ్ని కోల్పోయింది.

వెంకటాచలం మండలం వడ్డిపాళెంలో చల్లా వెంకట స్వామి (40) ఉప్పు వెంకట స్వామి (40) అనే ఇద్దరు అభాగ్యులు ఆ విషద్రావకానికి ఆహుతై పోయారు.

వీళ్ల వుసురు ఎక్సైజ్ శాఖకు కొట్టదా?

ఆర్ఆర్ హోటల్‌కు అరుదైన అవార్డు

మంజు హోటల్ ద్వారా నెల్లూరీయులకు కమ్మటి నాన్‌వెజ్ భోజనం రుచి చూపించిన కె. వెంకట రమణారెడ్డి – నెల్లూరుకు మంచి పేరు తెచ్చి పెట్టే అవార్డు సాధించారు. విదేశీ భారతీయుల కాంగ్రెస్ ఏటేటా స్వదేశంలోని ముఖ్యులకు సమర్పించే – ఫ్రైడ్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ అవార్డు – అందుకున్నా రాయన. అరుదైన గౌరవం ఇది. లండన్ కుబేరుడు స్వరాజ్‌పాల్, మిస్ యునివర్స్ సుస్మితాసేన్ వంటి ప్రసిద్ధులు స్వీకరించిన గౌరవమిది. అంతటి ఉన్నత పురస్కారం అందుకోవ డానికి రమణారెడ్డి చేసిన పుణ్యం – హోటల్ రంగంలో ఆయన సాధించిన ఘనతే. నెల్లూరు వదలి వెళ్లిన తర్వాత బెంగుళూరులో ఆర్ఆర్ హోటల్ చైన్ స్థాపించి, లాస్ ఏంజల్స్, పారా వంటి విదేశీ నగరాలలోనూ రెస్టారెంట్లు నడిపారు. ఆంధ్ర వంటకాల రుచి, నాణ్యతను నిలబెట్టడం ద్వారా

కొరవ 7 పేజీలో



కాంగ్రెస్ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితుడైన బి. శివాచారి

శ్రద్ధాంజలి



భట్టారం అదెమ్మ

ద్వితీయ వర్ధంతి 16.1.97

నీవు మాకు దూరమై రెండు సంవత్సరములైననూ నిన్ను ఎన్నటికీ మర్చి పోలేకున్నాము. నీ ఆత్మకు శాంతిని గల్గించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారులు:
బి.వి. సుబ్రహ్మణ్యం
బి.వి. చలపతి
మనువడు
బి.వి.ఎన్. శచీంద్ర

బలాది లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ ఆయాసము, బ్లడ్ ప్రెషర్ మొదలగు వ్యాధులపై పనిచేయును. జీర్ణశక్తి రక్తపుష్టి బలము, ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ.45/- మా వద్ద ప్రశస్త ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మశి
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట,
నెల్లూరు - 524 002.

1-1-97 నుండి 25-1-97 వరకు

CROWN-TV

1997 నూతన సంవత్సర ప్రత్యేక తగ్గింపు

NEC – JAPAN

	ధర	తగ్గింపు ధర
BLACK & WHITE 14', 17' & 20'		
COSMO GOLD	~~2,900~~	2,500
CLICK DELUXE	~~3,250~~	2,800
CAPTAIN	~~4,050~~	3,650
CAPTAIN ET	~~4,600~~	4,100
CONTOUR SUPER ET	~~5,550~~	5,100
CONTOUR OSD (REMOTE)	~~5,460~~	5,950
CABLE READY COLOUR TV'S		
CT 1425	~~11,500~~	10,600
CT 8010	~~14,200~~	13,200
FS 2131	~~16,800~~	15,200
F & FST 2103	~~16,500~~	15,300

అధికృత డీలర్స్ & సర్వీసర్స్ **స్టీరియో సౌండ్స్** ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 25428

ఆనంద్ కలర్ కేబిసో కంపెనీ ట్రంకురోడ్డు	శ్రీ పద్మా ఏజెన్సీస్ - కావలి.
వెల్లంకి ఎలక్ట్రానిక్స్ - వెల్లూరు.	అప్పర్ ఎలక్ట్రానిక్స్ - గూడూరు.
కల్పనా ఎంటర్‌ప్రైజెస్ - బుచ్చి	ఆర్కన్ ఎలక్ట్రానిక్స్ - చిట్రగుంట.
శ్రీ సాయి కిరణ్ ఎలక్ట్రికల్స్ - ఆత్మకూరు	శ్రీ రామా ఎలక్ట్రానిక్స్ - వాయుడుపేట.

L.I.C బాండ్ పోయింది

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పాలసీ నెం: 650538648 గల పాలసీ బాండు పోయినట్లుగా పాలసీదారుడు K.R. కృష్ణయ్య ద్వారా మాకు తెలియపరచడ మయినది. సదరు వ్యక్తికి డూప్లికేటు బాండు ఇచ్చే ప్రతిపాదన ఉన్నది. కావున ఎవరికైనా అభ్యంతరము ఉన్నచో L.I.C బ్రాంచికి తెలియపరచ గలరు. లేని యెడల డూప్లికేటు బాండ్ జారీ చేయబడును.

బ్రాంచి మేనేజర్ L.I.C of India, ఆత్మకూరు.



వెంకటేశ్వరపురంలో ప్రతిష్ఠించబోయే జకీర్ హుసేన్ విగ్రహాన్ని పరిశీలిస్తున్న మునిసిపల్ ఛైర్మన్ వివేకానంద రెడ్డి; కౌన్సిలర్లు పసుపులేటి విజయ కుమార్, పింది సురేష్, చాట్ల నరసింహ రావు, పూటకూరు లక్ష్మయ్య, భానుశ్రీ

కండ్లేరు

మొదటి పేజీ కొరవ

పెరిగే పలుకుబడి, తరిగే ప్రతిష్ట లెక్క చూసుకునే రాజకీయ వాదిగా అయితే - మళ్లీ అడగకుండానే సమాధానం చెప్తాడు సంజీవరెడ్డి; కానీ వచ్చే రాబడి, పోయే రాబడుల మధ్య జమా ఖర్చులు చూసుకొనే వ్యాపారికి జమపైనే మనసు మొగ్గు తేలుతుంది; అందుపల్లనే దొంగకు తేలుకుట్టినట్లు గమ్ము నుండి పోతున్నారాయన.

సంజీవరెడ్డి గారికి ఇప్పుడు వస్తున్న రాబడి - కండ్లేరులో ఏడుకోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పని. ఇప్పటికే ఆయన కుమారుడు, అల్లుడి పేర్లతో అక్కడ 17కోట్ల హెడ్‌స్లూయిస్ నిర్మాణం చేస్తున్నారాయన. దాని పేరుతోనే నాలుగైదు నెలల క్రితం 3కోట్లు దొంగ బిల్లు బేబులో వేసుకున్నారు. ఇప్పుడు దానికి అదనంగా కండ్లేరు రిజర్వాయర్‌కు రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఇంజనీర్ల చేత సిఫారసు చేయించి, ఆ పని "అత్యవసరం" కాబట్టి, టెండర్లు, గిండర్లు లేకుండా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ వర్క్ క్రింద తనకే ఇప్పించాలని ముఖ్యమంత్రిని ప్రాధేయ పడుతున్నారట. ఆ ఫైలిప్పుడు సిఎం టేబిల్‌పై వుంది.


నిజానికా పని విలువ రెండు కోట్లు కూడా చేయదట. కాని, అవినీతిలో ఆరితేరిన ఒక ఇంజనీరును తన పలుకుబడితో అక్కడకు బదిలీ చేయించి, అతడి ద్వారా ఆ పని విలువను 7కోట్లుగా పెంచి ఎస్టిమేషన్ తయారు చేయించి, పుట్ర పుడియంగా కొట్టేయడానికి పథకం రచించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు గారు ఈ విషయంలో మాటపాయం చేస్తున్నట్లుంది. బిల్లా మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీనికి బ్రేక్ కొట్టకుండా మంచి చేసుకోవడానికి పాదాభి వందనాలకు సిద్ధపడ్తున్నారు డిసిసి అధ్యక్షుడు; తనతో పాటు పార్టీని తనతా పెడుతున్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని, బిల్లా మంత్రిని అంతగా పొగడడానికి అసలు కారణం ఇది! ఏడుకోట్ల రూకల మైకంలో పడిపోయిన వాడికి మంచి చెడుల విచక్షణ తలకెట్లా ఎక్కుతుంది చెప్పండి? ఇంత లేటు వయస్సులో అంత ఘాటు ఆశలిందుకు మోసుకెత్తాయో మరి! ఏడు కోట్లు వచ్చి జేబులో పడినప్పుడు తుక్కు కాంగ్రెస్ పార్టీ మాత్రం ఏమి? చస్తేమి?

ఇంతింత పెద్ద ధనరాసులకు గాలం వేసే టప్పుడు కూడా - పరిగ గింజల వంటి తుఫాన్ నిధులపై ఆయనకు మమకారం ఎందుకు కల్గిందన్నది ప్రశ్న. కాంగ్రెస్ కార్యకర్తలు దండిన తుఫాన్ డబ్బు పూర్తిగా దిగమ్రింగేశా రాయన. అందులో యాభైవేలు మాత్రం తన పేరుతో సిఎం నిధికి పంపారట. అదెంత వరకు నిజమో ఆ పరమాత్మునికెరుక. పార్టీ డబ్బుతో తాను సోకు చేసుకోవ డానికి మనస్సొట్లా ఒప్పిందో మరి! తతిమా డబ్బు ఇనప్పెట్టెలోకి వెళ్లిపోయింది. వీధుల్లో అడుక్కతిని తెచ్చిన పేద ప్రజల సొత్తును ఆరగించే కంటే తుచ్ఛమైన పని ఇంకొకటి వుంటుందా?

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల కోసం కార్యకర్తలు కట్టిన ఇంచుమించు 70వేలు ఆయనే గుటకాయ స్వాహా చేశారని పిసిసి లెక్క పుస్తకాలు చెప్తున్నాయి. ఒక్కపైసా కూడా అక్కడ జమ కట్టలేదట మొత్తం భోంచేశారన్న మాట. అది ఈపాటి కెప్పుడో జీర్ణమై పోయి వుంటుంది కూడా. ఇప్పుడు మళ్ళీ సభ్యత్వాలు దండుతున్నారు. కనీసం రెండున్నర లక్షలు దండక మౌతాయి. సంజీవరెడ్డి గారికి ముచ్చటగా మూడవ జెన్ కారు కొనుగోలుకు ముల్లె రెడీ అవుతుందన్న మాట. బిల్లా కాంగ్రెస్‌కు ఎఐసిసి పంపిన జీపు సైతం ఆయన స్వంత ఆస్తిగా మారిపోయింది. కండ్లేరు కాంట్రాక్టు పనుల్లో బిజీగా తిరుగు తుంటుందది.

బిల్లా కాంగ్రెస్ పార్టీ ఎందరో అధ్యక్షులను చూసింది - తన పందేళ్ళ చరిత్రలో! కాని ఇంత నిస్సిగ్గుగా, బరితెగించి పార్టీ నిధులు భోంచేసే నాయకుణ్ణి, పార్టీకి ద్రోహం చేసే పెద్దమనిషిని ఎప్పుడూ చూసి వుండదు. ఇదీ ఒక అనుభవమని సరిపెట్టు



ఇటీవల మరణించిన స్వాతంత్ర్య సమరయోధుడు దువ్వూరు వీరరాఘవ రెడ్డి

గోవాల్సింది కాంగ్రెస్ వాదులు. పైకి మాట్లాడితే సంజీవరెడ్డి గారి నోట్లో నువ్వుగింజల పలె నలిగిపోతారు.

-డీలెంద్ర

మద్యం

మొదటి పేజీ కొరవ

అందుపల్ల ఇప్పుడు ఉప ఎన్నికలలో గెల్చి మద్య నిషేధం రద్దుపై వచ్చే వ్యతిరేకతను కూడా నీరు గార్చించేస్తానని చెప్తున్నారు చంద్రబాబు నాయుడు. ఆయన క్యాబినెట్‌లోని సగం మంది మంత్రులు మద్య నిషేధం రద్దుకు మద్దతిస్తున్నారు. కాని సిఎం తమ్ముడు శ్రీ రామమూర్తి నాయుడుతో సహా పలువురు ఎమ్మెల్యేలు మద్య నిషేధం రద్దును వ్యతిరేకిస్తున్నారు. మద్య నిషేధం వారిని రాత్రికి రాత్రి కుబేరులుగా పెంచు తుండడమే దీనికి కారణం.

తెలుగు దేశం ఎమ్మెల్యేలలో 70మంది వరకు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని నాటుసారా తయారీ, బ్రాందీ, విస్కీల స్మగ్లింగ్ వ్యాపారంతో సంబంధాలు కల్గివున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు వినికిడి. వీరిలో రామమూర్తి నాయుడు ప్రథముడు. బెంగుళూరు నుంచి రోజుకి కనీసం ఐదు లారీల సరకు రాష్ట్రంలోకి దించుతున్నారట ఆయన. వాటన్నిటికీ సిఎం సరుకని పేరు; ఏ చెక్ పోస్టులోనూ వాటిని నిలపరు. ఈ సంగతి సిఎంకి తెలుసో లేదోగాని రాష్ట్రంలోని ప్రతి ఎక్సైజ్ అధికారికి తెలుసు. ఆళ్ళగడ్డలో భూమానాగిరెడ్డి గారు ఒక బ్రాందీ ఫ్యాక్టరీయే నడుపు తున్నారని ఎక్సైజ్ అధికార్లు పసిగట్టారు. ఎవరికి ఏ బ్రాండ్ పేరుతో మద్యం కావాలన్నా - ఆ సీసా లేబిల్‌లతో అప్పటికప్పుడు డెలివరీ ఇవ్వగల్గిన సామర్థ్యం వుందట ఆ ఫ్యాక్టరీకి. పలు రాయలసీమ గ్రామాలలో ముఠా నాయకులు నాటుసారా తయారీని ఒక కుటీర పరిశ్రమ వలె నడుపు తున్నారు. ఆ గ్రామాలలోకి వెళ్లి సోదా చేసే ధైర్యం పోలీస్‌కు, ఎక్సైజ్‌కు లేదు.

తన పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల దగ్గర కోట్లాది రూపాయల సారా సొమ్ము చేరిపోవడం చంద్రబాబుకు సరిపడడం లేదు. రాజకీయంగా అది తనకు భవిష్యత్తులో పెద్ద సమస్య తెచ్చి పెడుతుందని ఆయన భయ పడుతున్నారు. మద్య నిషేధం రద్దుకు ఆయన తొందర పడడానికి గల కారణాలలో ఇదీ ఒకటి.

నేటి భారతం

2వ పేజీ కొరవ

చేస్తుంటాడు. గాంధీజీని కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు గతంలో స్టార్ టి.వీపై పరువు నష్టం దావా వేసి ఇతగాడు సంచలనం సృష్టించాడు. ఇటీవల గాంధీజీని కించపరిచే వ్యాఖ్యలు చేసిన బాల్‌థాకరేపై కూడా నిరసన బాణాలు ప్రయోగించాడు. ఐతే మహారాష్ట్ర సచివాలయం ముందు ఇతను

నాణానికి అవతలివైపు!

ప్రపంచ దేశాలన్నీ నాణాల స్థానంలో కరెన్సీ నోట్లు ప్రవేశ పెడుతూ పోతూంటే మన రిజర్వ్ బ్యాంక్ సాగించిన ధర్నా చప్పగా ముగిసింది!

'జీన్స్ గాంధీ'గా పిలవబడే ఈ మాంసాహారి మునిమనవడికి గాంధీజీ అడుగు జాడలు అందుకోవడం కష్టంగానే వుంది!

వ్యవహారం 'రివర్స్‌గేర్'లో నడుస్తున్నది. నోట్లను రద్దు చేసి నాణాలను ముద్రిస్తూన్నది. రెండు, ఐదు రూపాయల నోట్ల స్థానంలో నాణాలు వచ్చేశాయి. త్వరలో పది రూపాయల నోటు కూడా రద్దయి పోతుందట! నోట్లు నలిగి పోతాయి, చిరిగి పోతాయి. నాణాలయితే నిక్షేపంగా వుంటాయి అందుకే ఈ మార్పిడి అని రిజర్వ్ బ్యాంక్ చెప్పడం మన చెవిలో పన్వులు పెట్టడమే అంటున్నారు ఆర్థిక నిపుణులు.

అసలు సంగతేమిటంటే - రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం తమ అప్పుల వూబిలోంచి తప్పుకోవడానికి దీన్నొక తారక మంత్రం చేసుకోవడమే! కరెన్సీ నోట్లన్నీ రిజర్వ్ బ్యాంక్ అప్పులుగానూ, నాణాలు ఆస్తులుగానూ పరిగణించ బడతాయి. నోట్లను నాణాలుగా మార్చడమంటే అప్పులను ఆస్తులుగా మార్చిడి చేసుకోవడమే! రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసే పేపర్ కరెన్సీ విలువకు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీలను సమకూర్చవలసి వుంటుంది. నోట్ల ముద్రణ ఎక్కువయ్యే కొద్ది సెక్యూరిటీల భారం పెరిగి ఆర్థికలోటు ఏర్పడుతున్నది. నాణాల ముద్రణకు సెక్యూరిటీలు అక్కరలేదు. పైగా నాణాల బహిరంగ విలువ (ఫేస్‌వాల్యూ) వాటి అంతర్గత విలువ (ఇంట్రిన్సిక్ వాల్యూ)లలో వుండే తేడా ప్రభుత్వానికి లాభదాయకం! నోట్లను నాణాలుగా మార్చడం వల్ల ఇప్పటికి కేంద్ర ప్రభుత్వానికి పదివేల కోట్లు ఆదా అయిందట! ఇదండి మన చిల్లర రహస్యం!

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

రమణారెడ్డి తన ప్రతిష్ట పెంచుతున్నారు.

నెల్లూరు గర్వ పడే విధంగా - భారత దేశానికి గర్వకారణం అన్న పురస్కారం అందుకున్న రమణారెడ్డికి మా అభినందనలు.

పాయసం పద్యాలు

రమణకు స్నేహాంజలి!

వేస్తే వేషం – అది నటనకు భాష్యం
తీస్తే రాగం – అది పౌరాణిక పద్యం
దోస్తే మనసు – అది స్నేహికి నైవేద్యం
రేబాల రమణా – నీజీవిత మొక కావ్యం

జన్మభూమి పిడుగులు

వీళ్ళ పిల్లలు, స్కూళ్లకు
వేసిరి వెల్లలు, అడవులు పీకిన మల్లులు
కృషి వర్షంతో, హర్షంతో
ముత్యంలా పల్లెలు కడిగిన పెనుజల్లులు
రాళ్ళను పోసిరి గుట్టలు
రోడ్లను వేసిన దిట్టలు
పల్లె ప్రజలకు జన్మభూమితో
పంతం వెర్రిని పిడుగులు!

దొడ్ల దాతృత్వం

ఆస్పత్రి, కాలేజి, సింహపురికి
దొడ్ల సుబ్బారెడ్డి అందించిన కానుక!
అతనిలాగే లక్షలతో అభివృద్ధికి
నడుంకట్టి శేషారెడ్డి ధీటుగ!
డబ్బుంటే సరా, దాతృత్వం వుండొద్దా
ఉట్టికొక్కుదినం పట్టుకెళతామా సంపద
ఉన్నప్పుడు మంచి పనులు చేస్తేనూ
తరతరాల కీర్తి పంకానికి దక్కేనూ!

***

చక్కెర ఫ్యాక్టరీ ఎండి టక్కరివాడిగా వున్నాడు!

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరక్టర్ పెద్ద టక్కులమారి అధికారిగా కన్పిస్తున్నాడు. ఆయన్ను ఇటీవల ప్రభుత్వం బదలీ చేసింది. దానిపై చెరకు రైతులు ఆందోళన జరిపినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. అరంతా అతడిపై అభిమానమని ప్రచారం జరిగింది. కానీ తీరా విచారిస్తే – అదొక పెద్ద డ్రామాగా కన్పిస్తుంది. బదలీ ఉత్తర్వు చేతికి అందక ముందే ఉద్యోగులను భయపెట్టి ఫ్యాక్టరీ సమ్మెకు పురికొల్పాడట; ఫీల్డ్ సిబ్బందిని పురమాయించి, వైర్‌లెస్ సెట్లలో ఆదేశాలు జారీచేసి, రైతులను గదమాయించి ధర్నా చేయించారట.

క్రషింగ్ సీజన్ సమయంలో ఎండి బదలీ ఏ ఫ్యాక్టరీకీ మంచిది కాదు; కాని ఆ సాకుతో అధికార్లు బ్లాక్ మెయిల్‌కు దిగడం క్షమించరాని విషయం. లోతుకు వెళ్లి చూస్తే – ఫ్యాక్టరీ నిధులు చాలా పెద్ద మొత్తంలో స్వాహా చేసినట్లున్నా రాయన. నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు సృష్టించి, లక్షలు దిగమ్రింగారట. అవన్నీ బయట పడతాయనే భయంతో బదలీ రద్దుకు ఇంత నాటక మాడినట్లున్నారు. ఫ్యాక్టరీ క్షేమం పేరుతో ఇటువంటి టక్కరి వ్యక్తులను సహించడం – ఫ్యాక్టరీకే నష్టం. ఆయనపై కలెక్టర్ గారు విచారణ జరిపించడం బాగుంటుంది.

ఉన్నం బసవయ్యపై పార్టీ పరమైన చర్య?

పలు రకాల వివాదాలలో ఇరుక్కొన్న సిపిఎం కౌన్సిలరు, కళాకారుడు శ్రీ ఉన్నం బసవయ్యపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్య తీసుకోవాలనే చర్చ సిపిఎంలో అంతర్గతంగా జరుగు తున్నట్లు వినికిడి. జక్కా వెంకయ్య గారు – అదేమీ లేదు, మీ కల్పన మ కమేనని కొట్టి పారేశారు – అ ితే! నిప్పు లేనిదే పొగరాదు కదా? విచారించి మళ్లీ చెప్తాం.

మరణం

రక్తదాతల సంఘం అధ్యక్షుడు శ్రీ పివి సుబ్బారెడ్డి తండ్రి, ప్రముఖ మైకా మైనర్ పాదెర్ల శ్రీరాములు రెడ్డి 14 తేది నెల్లూరులో మరణించారు. ఆయనకు ఒక కుమారుడు, ఐదుగురు కుమార్తెలు. వారి కుటుంబానికి మా సానుభూతి.

రాయి-తురాయి

* కవికి కావలసింది ఆగ్రహం కాదు -
సంయమనంతో కూడిన ఆవేశం!

సతీష్ చందర్ భావావేశం ఉన్న 'దళిత' కవి. ఆవేశపూరితమైన తన అనుభూతిని అటూ ఇటూ పొల్లి పోకుండా అక్షర చషకంలో నింపి -'పిబరే కవితారసం' అంటూ చదువరుల పెదవుల కందిస్తాడు. సాదా పలుకులను సాహిత్య సుగంధం అద్దుతాడు. సొగసైన శబ్ద చిత్రాలు చిస్తాడు; కంటికి, ఇంపైన భావచిత్రాలు గిస్తాడు. కాని, ఒక్కటే లోపం - వడపోత వైపు తప్పడం వల్ల అడపాదడపా ఇసుమంత కసుమూలం రసనేంద్రియానికి అంటుకొంటుంది.

అగ్నిమిత్ర

కటకట పడకుండా గటగట తాగలేం. తుయన రాసిన వచన కవిత "కడిగిన కవిత్వపాదం," ('వార్త' 19.10.96 -) పరామర్శించే ముందు దళితోద్యమ పుట్టు పూర్వోత్తరాలను గురించి చిన్న ముచ్చట.

మార్క్స్ కులవ్యవస్థను గురించి ఒక్క మాటయినా అనలేదు - మార్క్సిస్టుల మని చెప్పుకొనే కమ్యూనిస్టులు - విప్లవ కమ్యూనిస్టులు కూడా - కులపటవృక్షంపై కుఠార మెత్తటం లేదు. దుర్భరమైన అవమానాలతో దురపిల్లుతున్న వారికి మార్క్సిజం మార్గ నిర్దేశం చెయ్యటంలో విఫలమైంది. అగ్రవర్ణాల దురహంకార పదఘట్టనలో నలిగి నుజ్జవుతున్న తమకు సంజ్ఞాదీపిక (Beacon light) కాలేక పోయింది. అంచేత మార్క్సిజంకు - 'టాటా, గుడ్‌బై'.

అంబేద్కర్ కులవ్యవస్థ కుళ్లును, కుత్సితాన్ని దూదికినట్లు ఏకిపారేశాడు. కులం కంపే ఇంపనుకొనే మనుషులకు దేశభక్తి రక్తినివ్వదన్నాడు. కులం ఉన్ననినాళ్లూ జాతీయ సమైక్యతా, సమగ్రతా ఆకాశపుష్పం అన్నాడు. దళితుల్ని దళితులే ఉద్ధరించుకోవాలన్నాడు. ఆయనే 'మా' ఆరాధ్యదైవం. ఐదీ - స్థూలంగా దళితుల వాదన.

వేల సంవత్సరాల తరబడి రాటుదేలి నేటుకొని ఉన్న కులవ్యవస్థను కుళ్లగించి, పెళ్లగించి వెయ్యాలనే ఆశయం సిద్ధాంత పరంగా గొప్పదే కావచ్చు. కాని ఆచరణ రీత్యా అసాధ్యం. ఆర్థిక అసమానతలే అన్ని అనర్థాలకూ మూలం. అవి అంతరించి పోతే, అంతరాల దొంతరలు వాటంతట అవే కుప్పకూలి పోతాయి. ఇది సూక్ష్మంగా మార్క్సిస్టుల ప్రతి వచనం. కాబట్టి దళితోద్యమానికి వెందలం (Back ground) మార్క్సిజం కాదు; అంబేద్కర్ ఆలోచనాధార. పరస్పరం విరుద్ధమైన ఈ భావ సంఘర్షణ లోంచే దళితోద్యమం బయట పడింది. ఈ స్ఫూర్తిలోంచి మేల్కాంచిందే దళిత కవిత్వం.

ఏతావాతా తేలిందేమిటంటే దళితులు తమ నిగళాలను తామే విదలించు కోవాలనే తీర్మానానికి వచ్చేశారు. తెగింపుతో గళమెత్తి పలుకుతున్నారు. కలమెత్తి ఝళిపిస్తున్నారు. మనం సహృదయులం; సిద్ధాంత రాద్ధాంతాలతో పనిలేని వాళ్లం. ఉద్యమం ఏదైనా - అందులోంచి ఉద్గమించేదంతా కవిత్వమా, కాదా? అన్నదే ప్రశ్న. కవిత్వం - కవిత్వంగా ఉంటే కళ్లకద్దు కోవలసిందే. అది కానిదాన్ని కాదనక తప్పదు మరి.

"కడిగిన కవిత్వపాదం -"పేరులో ఏముంది? అంటారుకాని, ఈ పేరునే 'పెన్నిధి' దాగి ఉంది. అగ్రవర్ణాల ఆభిజాత్యం లోంచి ఆవిర్భవించి, వాళ్ల ఆలనా పాలనలో ఉన్న కవిత్వాన్ని ఈ కవిత ఉతికి ఆరేస్తుందన్నమాట. లేదా, కవిత్వం కడిగిన పాదం అని అన్వయించు కొంటే - (అన్వయం వివక్షా ధీనమా?) - పంచముల పాదాలను కడిగి పునీతుల్ని చెయ్యడం కావచ్చును. అన్వయం ఎట్లయినా మంచి భావస్ఫోరకమైన పేరు -.

"ఒక్క కులం పట్టుకున్నందుకు
వెయ్యి కత్తిపోట్లా?
ఉరుములు మెరుపులతో
వొళ్లు చీరుకపోయినా
'మొండి కొడవలి'లా నవ్వడం
నింగికి తెలుసు, ఆకాశాన్ని నేను."

దళిత కవిత్వంపై వస్తున్న విమర్శలను ఎత్తిపొడుస్తూ, మొండి కొడవలికి అర్థ వివరణ ఇవ్వటం జరిగింది. ఇంద్ర ధనుస్సును "మొండి కొడవలి" అంటారట. ఈ మాట దేశ పరివ్యాప్తమైంది కాదు. అప్రసిద్ధం. కవిత్వా సాధనం అంటే పుటోనోట్సు చూచుకొంటూ పొద్దుపుచ్చు కోవడం కాదు; ఝటితిస్ఫురణ. భావం తటిల్లతలా తళుక్కుమనాలి. సొగసైన శబ్ద చిత్రమే. గంభీర భావచాలనం మనల్ని చకితుల్ని చేస్తుంది కూడ. ఎప్పుడు? పుటోనోట్ చూచిన తర్వాత అప్రతీతమై నందువల్ల భావావబోధకు అంతరాయం తప్పలేదు.

"వానచినుకు నాటితే
వరద చెట్టయినట్లు
నెత్తుటి బొట్టు తాకితే నిలువెల్లా
మండిపోవడం
నెలకు తెలుసు, రక్త బీజాల్ని నేను."

అడుగడుగునా శబ్దచిత్రాలు; చిట్టిపొట్టి మాటలు చిట్లి చిమ్ముక వస్తున్న ఖరకిరణ భావప్రసరణం.

"చిన్న చీకటి దుప్పటిలో
సగం భూగోళాన్నిదూర్చినట్లు
చిరువాక్యంలో శతాబ్దాన్ని
అమర్చడం నాకుతెలుసు
అక్షరం ఆవహించిన వాణ్ణినేను."

ఉరవళ్లు, పరవళ్లుగా ఉరకలేస్తూ పరిగెత్తే ప్రవాహం ఒడ్డును కోసుకొంటూ, చెట్టుగుట్టల్ని చుట్టుకొంటూ, బీళ్లను చీల్చుకొంటూ చిత్ర విచిత్రమైన దృశ్యాలను కల్పించినట్లు, పట్టరాని భావోద్రేకం పరుగందుకొని కమ్మని భావ చిత్రాలను కళ్లకు గట్టి ఆగని వేగంతో సాగిపోతూంది. మాటలా ఇవి? తేనె పట్టును పిండితే జొటజొట జారిపడే తేనెచినుకులు. ఏమి సంవిధాన చమత్కారం? అల్పాక్షరాలలో అనల్పార్థ రచన.

"కరవాలం విరిగి పోయిందా?
కవిత్వాన్ని విమరుతున్నాను అందుకో!
రెండంచుల ఖడ్గమిది
పసిపాప నవ్వినట్లు ఒకవైపు
సింహం నడిచినట్టు యింకొకవైపు
సందేహించకు, స్వప్న
సంభాషణంనాది".

డబ్బు వమ్ముసేత మనిషిని దివాలా తీయించినట్లు, కవిత్వంలో మాటల దుబారా భావదీప్తికి చేటు. " సందేహించకు, స్వప్న సంభాషణం నాది. 'నాది' తర్వాత అవ్యయార్థకమైన "అని" చేర్చి "నాదని" అంటే అర్థం ఇట్టే పట్టియవచ్చు. అయితే ఇది వచన కవితలో చేయి తిరిగిన కవి చేసే పనికాదు; చేతగాని వాడు వాతలేసుకొనే పని. "అని" చేర్చితే సంవిధానానికి హాని అనివార్యం. అది లేకుండానే 'కలవరింత కాదు' అని వ్యంజన. "కరవాలం విఫలమైందా" అన్న ప్రశ్నలో ఉద్యమంగా విఫలమై వ్యక్తి హింసారి రసంలో మునిగి తేలుతున్న నగ్నలిజానికి మందలింపు. తర్వాత పాదాలు కవిత్వ ఖడ్గానికి కైమోడ్పు. ఇంత వరకు సరే; సింహం జంతువుల్లో కడు సోమరిపోతని విజ్ఞులంటారు. ఎంచుకొన్న ప్రతీక విప్రతీప మవుతున్న దన్న స్పృహ ఉన్నట్లు లేదు. Boomerang అంటే ఇదేనేమో?

"పడగలో ప్రణయాన్ని దాచుకొన్న సర్పమిది
తలలో బోధివృక్షం, తోకలో యజ్ఞం
తత్తర పడకు, శివుని మెడను
పెనవెయ్యగల వచనం నాది"

కొరప 11 పేజీలో

పంచాఙ్గమ్

గురు మౌఢ్యమి జరుగు చున్నది.

జనవరి తిథులు

పుష్య శుద్ధ

తే 17 శని దశమి ప.గ. 4.10 వ
తే 19 ఆది ఏకాదశి ప.గ 3.56వ
తే 20 సోమ ద్వాదశి ప.గ. 4.10 వ
తే 21 మంగళ త్రయోదశి ప.గ. 4.56వ
తే 22 బుధ చతుర్దశి సా.గ 6.00 వ
తే 23 గురు పౌర్ణమి రా.గ. 7.50 వ
తే 24 శుక్ర పాడ్యమి రా.గ. 9.50 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.,

మాటలతో ఆట - 39

	1		2		3		4		5		
6			7				8	9			10
		11			12					13	
	14			15		16	17		18		
19			20		21		22	23			
		24			25					26	
	27			28			29		30		
31			32			33				34	35
		36			37				38		
	39			40				41		42	
43			44			45				46	
		47			48			49			

అడ్డం:

1. కోపం (3)
3. "పా"గల వనం; పవిత్రం (3)
5. హాలహలం తుంచితే నాగలి (2)
6. ఆటకత్తె (2)
7. లక్ష్మణ స్వామి తల్లి (3)
8. గభాలున పన్ని; భా తెంచి. లునవతుంచెయ్; సూర్యుడు (3)
11. గోమాయువులో ఆవు (2)
12. కంటిలోని నలుపు, కాలి - (2)
13. శ్రీకృష్ణుడి బావమరిది (2)
14. కూడు ఉంటే సరిపోతుందా? నివాసానికి ఇదికూడ అవసరం(2)
16. ఇరుకు లోయలో పడితే రెండు (2)
18. ఆద్యుడు;లో మధ్యాక్షరానికి "మణి"ఇస్తే సూర్యుడవుతాడు(3)
19. స్త్రీ (2)
20. వస్తువుపై భాగం (3)
22. సుమతికి వ్యతిరేకం (3)
24. ఒక కార్తె (2)
25. వేగు చుక్కలో గుటక (2)
26. పాండవుల వంశం (2)
27. కొమ్ములుంటే ఈ పని చెయ్యొచ్చు (2)
28. మనసొద వదులో పిసుగను కాల్చటానికి పేర్చిన కొట్టలపోగు (2)
30. ఇంగ్లీషులో శరీరం (2)
31. అగ్ని (2)
32. కావరంలో శ్రేష్ఠం (2)
33. ఊక; నగము; వెతికితే తక్కువ (3)
34. సముద్రంలో ఉండే పెద్ద చేప (2)
36. ఆభరణం; అలంకరించండి (2)
37. కొప్ప ముడుచు కోవడం (3)
39. గద ట్రక్కులో చూస్తే లభిస్తుంది (2)
40. -శుభం తెలియదు నాకు (2)
41. చర్మంపై సన్నని బొబ్బలు; వేపమండ వేస్తే పొయ్యే చర్మవ్యాధి (3)
43. భూమి (2)
44. ఆకుపక్షిలో పొట్ట (2)
45. ఆ తాతకు దీర్ఘం వద్దు; ఎక్కువైన (3)
46. "కడు" తిరగబడింది (2)
47. పెద్దచెట్లలో ఏర్పడే కలుగు (2)
48. నీకూ నాకు పందెం; బావిలోకి చూడు (2)
49. మురికిలో ముంజేతి కంకణం (3)

నిలువు:

1. కిటికిలో పందిని తోలండి (2)
2. -మేసి ఆవు కమ్మని పాలిచ్చు (3)
3. గిన్నెలో యోగ్యత (3)
4. -వాచి బింగు బుర్ర (2)
5. ఢిల్లీలో ఏనుగు (2)
6. న....న.. అంటే నత్తికాదు. చిగురు (2)
9. శివుడు వొండికి పూసు కొనేది (2)
10. శ్రీకృష్ణుని వరించి పెండ్లాడిన వనిత (3)
11. "గూటిలో చిలకేదిరా" అంటా డేమిటి? పంపందిఉంటే? (2)
15. -నారసింహుడు, పూనకం అన్నమాట (2)
17. "భామనే సత్యభామనే"లో ఆడ కమలహాసన్ పాడిన పాటలో మొదటి రెండు (2)
18. వెలుగు (2)
19. చేమిరిపాటులో కీడు (2)
20. భార్యతల్లి (2)
21. ముగ్గకు వికృతి (3)
23. మాదిరి (2)
24. చీపురికట్ట చేసేపని (2)
26. పశువుల పానీయం (3)
27. చీర కట్టాలంటే ఇది పొయ్యాలసిందే (2)
28. ఒక రకం కూరగాయ (2)
29. అడవిలో నీరు (3)
31. ఆవుదూడల మూతికి తగిలించేది (2)
32. నగలు లేకపోతే స్త్రీలు దీనితో బాధ పడతారు (2)
33. గ్రామంలో ఊట (2)
35. అమితం కానిది (2)
36. దాగి ఉండటం (2)
37. రైతు భంగంలో ఏరుకొంటే మేక (2)
38. హల -లకు ఇత్వం ఇవ్వండి; శ్రీకృష్ణుడిఅన్న పలుకుతాడు(2)
39. "వైకుంఠు పొగడని వక్త్రంబు వక్త్రమే తరుణాళి నిర్మిత -గాక. తెడ్డు (2)
40. కన్ను (2)
41. సతతములో ఒక"త" తప్పినా అదే అర్థం (3)
42. ఉరుముతో పడేది (3)
43. -నీరు ప్రసవజలం (2)
44. బాలుడు; -కుంక (2)
45. దిన్ని పెనుమోర పోసుకొని తినండి (2)

మాటలతో ఆట - 37 సమాధానాలు

అడం: 1.అని 2.తుని 3.ఆను 4.వాగు 6.గిట్టు 7.ఘన 8.యానం 9.వెలది 10.అటక 11.దండ 14.భువి 15. వారం 17.మొదవు 18.శక్తి 19.జాలి 20.ఉప్పు 21.నీరం 22.ఓగు 23.రెప్ప 24.హామి 25.మాపు 26. దిట్ట 28.తీరం 29.రోసం 30.కిక్కు 31.పిట్టు 32.దాచు 33.వాయి 34.తుల్లి 35.ఉల్లి 36.రాక 37. మెప్ప 38.గాసి 40.నుయి 41.వాడ 42.తోడు 43.నుర 44.నుడి 45.ఊగు 46.వీలుపు 47.తాళి నిలువు: 1.అట్టు 2.తునక 3.ఆనందం 4.వాలము 5.గుడి 6.గిది 7.ఘటము 12.డవాలి 13.గాదము 14.భుక్తి 15. వాలి 16.ముప్పు 17.మొలక 18.శరం 19.కాగు 20.ఉప్ప 21.నీమి 22.ఓపు 23.రెప్ప 24.హారం 25.మాసం 26.దిక్కు 27.దట్టు 28.తోచు 29.రోయి 30.కిల్లి 31.పిల్లి 32.దాడి 33.వాక 34.తుప్ప 35.ఉసి 36. రాయి 37.మెడ 38.గాడుపు 39.మురళి 40.నుడి 41.వాగు 42.తోలు 43.సుతా

సరైన సమాధానాలు పంపినవారు: ఆలపర్తి వసుధ, తెనాలి; పాటి వీరేశ్వరాచారి, వాస్తు రామచంద్ర, వాస్తు వరలక్ష్మి రామచంద్ర, వెల్లూరు; వి. మమత, రాపూరు; ఇ.యల్. రెడ్డి, వెల్లూరు; యస్.వి. రెడ్డి, చిత్తూరు; ఎస్. పరస్వతి, తిరుపతి; యం. వెంకట రత్నం, తిరుపతి; జి.వి. సుబ్రహ్మణ్యం, అత్మకూరు; విజేత: ఆలపర్తి వసుధ

కాజోల్‌కు కాబోయే వరుడు హరీ అన్నాడు!

అలనాటి హిందీ నటి తనూజ కూతురు కాజోల్ వనపిట్ట. ఎప్పుడూ ఏదో వాగుతూనే ఉంటుంది. ఎ.వి.ఎం వారి" మెరుపుకలలు" సెట్‌లో ఆమెను కలిసినపుడు "ప్రేమ" గురించి ప్రస్తావన వచ్చింది. దానికి ఆమె ఇచ్చిన సమాధానం: "ప్రేమ లేదు; దేమ లేదు. నా డిక్షనరీలో 'లవ్' అనే పదమే లేదు. మా అక్కలిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్న వారే. కాని, ఇప్పుడు వాళ్లు తమ భర్తలతో కాపురాలు చేయడం లేదు. విడిపోయారన్నమాట. తెలియని వయసులో చేసిన తొందర పాటుకు ఇప్పుడు వాళ్లు ఫీల్ అవుతున్నారు. నేను మొండిదాన్ని. 'ప్రేమ' అనే మాటను పట్టించుకోను." అన్నదామె!

హేండ్‌బ్యాగ్ లోంచి ఒక సన్యాసి ఫోటో తీసి చూపిస్తూ," ఈయన పేరు కృష్ణాపటేల్. తొంభై ఏళ్ళుంటాయి. బొంబాయి జూహు సముద్ర తీరంలో ఆయనకు చిన్న ఆశ్రమం ఉంది. నాకేదైనా సమస్య ఎదురైతే, ఆయన దగ్గరికి పరుగుతీస్తాను. అసలు మూడేళ్ల క్రితమే నాకు పెళ్ళయి వుండవలసింది. నిశ్చితార్థానికి ఏర్పాటయింది. వరుడు బ్యాంక్‌లో ఉన్నతోద్యోగి. సాధువు దీవెన పొందడానికి కలిశాను. 'అప్పుడాయన - అమ్మాయి, ఈ నిశ్చితార్థమే జరగదు. అంతా నీమేలుకే. నువ్వు విచారించనక్కర్లేదు," అన్నారు; ఆశ్చర్యం, నిశ్చితార్థం నాటి ఉదయమే



కోరుకున్న ప్రియుడు చిత్రంలో వడ్డే నవీన్, ప్రేమ

డబ్బింగ్‌లో అఖిల్ రికార్డు

చిన్న పిల్లలను నటింప జేయడం కష్టమని అందరికీ తెలుసు. వాళ్ల చేత డబ్బింగ్ చెప్పించడం ఇంకెంత కష్టమో! చాక్‌లెట్ల పంటి ఆకర్షణలు చూపి, వాళ్ల మూడ్ కోసం గంటల తరబడి ఎదురు చూడాలి. "సిసింద్రి" చిత్రంలో మాస్టర్ అఖిల్ అమాయకపు నవ్వులు రికార్డ్ చేయడానికి ఎన్నో రోజుల పాటు డబ్బింగ్ కాల్‌షీట్లు తీసుకోవలసి వచ్చింది. అఖిల్‌ను నవ్వించడానికి నానా అవస్థలు పడక తప్పలేదు. ఎప్పుడు నవ్వితే అప్పుడే రికార్డింగ్ జరిపేవారు. మొత్తం మీద అతి పిన్న వయస్సులో డబ్బింగ్ చెప్పిన ఘనత చిరంజీవి అఖిల్‌దే.

ఆరుద్ర రామలక్ష్మి

తన చిన్న తనంలో "కలియని పట్టాలు" అనే కథ వ్రాసింది రామలక్ష్మి. అప్పుడామె భాసా సుబ్బారావు సంపాదకత్వంలో వెలువడే "స్వతంత్ర" పత్రికా కార్యాలయంలో పని చేస్తూండేది. అక్కడే 1951లో తొలిసారిగా ఆరుద్రను చూసింది. కాలేజిలో బి.ఎ., చదివే టప్పుడు ఆమెకు కవులుగా దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీలు మాత్రమే తెలుసు. ఆమె తొలి కథల సంపుటి "విడదీసే రైలుబళ్ళ"కి తొలి పలుకులు వ్రాయమని ఒకసారి ఆరుద్రను కోరింది. అప్పుడే ఆరుద్ర వ్యక్తిత్వం ఆమెకు బాగా ఆర్థమైంది. ఆయన నిర్మొహమాటి. ఆడపిల్ల కదా అని పొగిడి రాయలేదు; ఆర్నెల్లు తిప్పి తిప్పి తొలి పలుకులు రాసిచ్చారు. ఆ పరిచయమే వాళ్ల సాన్నిహిత్యాన్ని పెంచింది. 1955లో వారిరువురూ భార్యా భర్తలయ్యారు.

ఎంఎస్ రెడ్డి రామాయణం దృశ్యకావ్యమే!

గుజరాత్‌లో 12ఏళ్ళ బాలలతో "రామాయణం" నాటకం వెయ్యి సార్లకు పైగా ప్రదర్శింప బడిందన్న వార్త స్ఫూర్తితో, ఈ తరం ప్రేక్షకులు మెచ్చుకునేలా "రామాయణం" చిత్ర రూపకల్పనకి పూనుకున్నారు - 'సహజకవి' మల్లెమాల సుందర రామిరెడ్డి. ఎన్‌టిఆర్ మనుమడు, హరికృష్ణ కుమారుడు మాస్టర్ ఎన్.టి.ఆర్ శ్రీరాముడుగా, స్మితా మాధవ్ సీతగా, మూడువేల మంది పిల్లల చేత 16నెలలు శ్రమించి తయారు నిర్మించిన "రామాయణం" చిత్రాన్ని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు. మాధవ పెద్ది రమేష్ సంగీతం, భాస్కరరాజు శిల్పం, శేఖర్ ఛాయాగ్రహణంతో, దర్శకుడు గుణశేఖర్ కలగలిసి రమణీయ దృశ్య కావ్యంగా తయారైంది చిత్రం. "ఈ దృశ్య కావ్యం తయారు చేయడానికి డాక్టర్ పుండేల మాలకొండారెడ్డి, దివాకర్ రెడ్డి, శివారెడ్డి, బాలయ్య, పి.వి. నారాయణ రెడ్డి గార్లు ఆర్థిక సహాయాన్ని అందించారు. మిత్రుల ప్రోత్సాహమే నా మహదాశయాన్ని విజయవంతం చేసింది. శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 4న 'రామాయణం' విడుదలవు తుంది,' అన్నారు ఎం.ఎస్.రెడ్డి.

కొరవ 11 పేజీలో

శ్రద్ధాంజలి



మా తండ్రి

పాదెర్ల శ్రీరాములురెడ్డి గారు

14.1.1997 తేది మంగళవారం పరమపదించారు.

వారి ఆత్మకు చిరశాంతిని కలుగచేయమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు

29.1.97 తేది బుధవారం – నిలుపు
30.1.97 తేది గురువారం – ఎత్తురేవు (పెద్దకర్మ)

నెల్లూరు, లక్ష్మీపురంలోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియ గోరుతాము.

పాదెర్ల వెంకట సుబ్బారెడ్డి,
BA.,BL.,
P.V. Subba Reddy, Advocate



డాక్టరేట్ పొందిన గోపాలరెడ్డి గారి బంధువులను అధికారులు సత్కరిస్తున్న కవి ప్రకాశం; ప్రక్కన కార్యక్రమ నిర్వాహకుడు వివి నరసింహం.

జనవాణి

3 పేజీ కొరవ

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాలేదంటున్నారు. నిజాయితీగా డిపాజిట్లు కట్టిన వారిని చీటింగ్ చేయడం తగదు.

హైదరాబాద్ నాగరాజు

ప్రభుత్వ వైఖరి మారాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, బడుగు వర్గాల ప్రజలకు, ముఖ్యంగా బాలబాలికల అభివృద్ధికి అంగన్‌వాడీలు నిర్వహిస్తున్నారు. కాని అంగన్ వాడీలపై అధికారులకు శ్రద్ధ లేకపోవడం వల్ల దుర్వినియోగం ఎక్కువై పోయింది. అంగన్‌వాడీలు నిర్వహించే వారికి రాజకీయ నాయకుల సిఫార్సులు ఖచ్చితంగా ఉంటున్నాయి. ప్రతి విషయంలోనూ అన్యాయం ఎక్కువై పోయింది. పసిబిడ్డల నోరు కొట్టి సంపాదించే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి.

నెల్లూరు ఎ. సీత

వాస్తవాలు వ్రాసారు

డిసెంబరు 27 తేది సంచిక 'సణుగుడు' అణిముత్యాల్లాంటి మాటలతో ఎంతో అర్థవంతంగా వుంది. ప్రస్తుత మంత్రులు ఎమ్మెల్యేల ననుసరించి నడవాల్సి ఉందనే వాస్తవ పరిస్థితితో బాటు, చంద్రమోహన రెడ్డికి జరిగిన సత్కారం మంత్రిత్వానికి జరిగిన సత్కారమే తప్ప వ్యక్తికి కాదని చెప్పడం పచ్చి నిజం. మంత్రి పదవి శాశ్వతం కాదు; పనులు శాశ్వతం అని ధైర్యంగా వ్రాయడం జమిన్‌రైతుకే చెల్లింది. అదే విధంగా రామయ్యంగార్ కాలధర్మం వార్తను ఎంతో చక్కగా వ్రాసారు. రోగ నిర్ధారణలో ఆయనది ప్రత్యేక శైలి. వ్రేళ్లతో తట్టి వాటాన్ని కనిపెట్టడం, అనవసరమైన మందులు వాడక పోవడం ఆయన ప్రత్యేకత. నెల్లూరు వదలి వెళ్లిన తర్వాత ఆయన్ను గూర్చిన సమాచారం ఏదీ లేదు. మరణవార్త చదివాక ఆయన జనం స్మృతి పథంలో మెదిలారు.

నెల్లూరు సి. నారాయణరావు

కాంగ్రెస్ ఆఫీసులో లైబ్రరీ పెట్టండి!

ప్రతి పార్టీ ఆఫీసు వద్ద ప్రొద్దున్నే నాలుగు పేపర్లు తెప్పించడం, కార్యకర్తలు వచ్చి కూర్చుని చదువుకోవడం రివాజు. కాని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు దగ్గర ఇటువంటి వసతే లేదు. లక్షలు చేసే బిల్డింగ్ ఉంది. అండర్ గ్రౌండ్‌లో చిన్నపాటి [illegible]

ఉపయుక్తంగా ఉంటుంది.

నెల్లూరు టివి నారాయణ

తెలుగు నాయకుల సారా వ్యాపారం

చట్టాన్ని చేసినవాళ్లే చట్టాన్ని ధిక్కరిస్తే ఇక ప్రజలకు దిక్కెవరు? సైదాపురం మండలం తుదలపల్లి గ్రామంలో సారా కాస్తున్న వారిని మంత్రి పరసా రత్నం, రాపూరు ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి రక్షించాలని ప్రయత్నించడం అన్యాయం. జిల్లాలో తెలుగు నాయకుల అండదండల వల్లే దొంగ సారా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతూంది.

సూళ్లూరుపేట కె.మధుసూదనరెడ్డి

మూలపేట కొళాయిలు

మూలపేటలో మునిసిపాలిటి కొళాయిలు దిక్కులేని దీనావస్థకు చేరుకున్నాయి. రాజాగారి వీధి మెయిన్ లైన్‌లో సిద్ధయ్య గారి సందులో ముత్తాతల కాలం నుంచి మునిసిపాలిటి కొళాయి ఉంది. కాని ఇందులో నీళ్లు రావు – వస్తే ఆగవు. ఈ కొళాయికి రెండువైపులా చెత్త కుప్పతొట్లు, ప్రక్కనే ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫారం, దుర్గంధం, చెత్తాచెదారం మధ్య నీళ్లు పట్టుకొని, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఎన్నిసార్లు మునిసిపల్ అధికారులకు మొరపెట్టుకొన్నా ఫలితం లేదు. ప్రజల బాగోగులు మునిసిపల్ పాలకులకు పట్టవా?

నెల్లూరు రాచమల్లి పిచ్చయ్య

రంగడి గోపురాన్ని కాపాడండి!

విక్రమ సింహపురానికి ఉత్తరం వైపు ఆకాశాన్నంటుతూ నెల్లూరు ధార్మిక దీపంగా విరాజిల్లుతున్న రంగనాయకుల స్వామి గోపురాన్ని ఇప్పుడు కాలుష్య కర్మాటక కోరలు మ్రింగేస్తున్నాయి. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ, నరసింహ కొండ వద్ద గల తవుడు ఫ్యాక్టరీలు వెలువరిస్తున్న వాయువులలో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులే కాక పురాతన కట్టడాలకూ ఇబ్బందులు వచ్చి పడుతున్నాయి. రంగడి గోపురానికి దగ్గరగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం వల్ల, కూడా గోపురాని కున్న గచ్చు పెచ్చులుగా ఊడిపచ్చి ఇటుకలు వెలపలకు కనిపిస్తున్నాయి.

నెల్లూరు జి. రామయ్య

వారఫలాలు

తేది 18.1.97 నుండి 24.1.97 వరకు. మీనంలో కుజ, శుక్రులు; కుంభంలో బుధ, శుక్రులు; మకరంలో రవి, గురువులు; ధనస్సులో శని, రాహువులు; వృశ్చిక మిథున కర్కాటకాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)



వ్యాపార అభివృద్ధి ప్రయత్నములు గాని, క్రొత్త పెట్టుబడులు గాని ఆదాయమును పెంచును. వృత్తి ఉద్యోగులకు అర్థికముగా అశాజనకముగా వుంటుంది. ఈ రాశివారికి కోపము పట్టుదల ఎక్కువగా ఉండును. సాంస్కృతిక, శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబ సౌఖ్యము, గౌరవ ప్రతిష్ఠలు బాగుండును. క్రొత్త వార్తలు వింటారు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు; రోహిణి, మృగశిర 1,2పాదాలు)



వృత్తి, ఉద్యోగ జీవనము కల్గిన వారికి ఆదాయము బాగుంటుంది. పనివత్తిడి ఎక్కువగా ఉంటుంది. పిల్లల విద్యాభివృద్ధి చూడవచ్చు. కుటుంబ సభ్యుల అనారోగ్యము చూడవచ్చు. మీ పనులకు ఇతరుల సహాయమును తీసికొనడం మంచిది. గౌరవం బాగున్నా ఖర్చులకు కూడా కొదవ ఉండదు [illegible] నష్టము, ఇతరులకు సహాయపడబం ఉంటుంది. మిత్రుల అధికారుల అనుకూలత ఉంటుంది.

మిథునం

(మృగశిర 3,4పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3పాదాలు)



ఉద్యోగ జీవనము కల్గినవారికి శ్రమ, విపరీతమగు ఖర్చులుంటాయి. వృత్తి వ్యవసాయ వ్యాపారులకు ఆదాయము బాగుంటుంది. కుటుంబ సభ్యులతో భేదాభిప్రాయములు, బయట వ్యవహారాలలో తగాదాలు వస్తు నష్టము కలగవచ్చు. న్యాయ విషయాలలో అనుకూలత లేదు. ప్రవృత్తి ద్వారా కాల విలంబన చేస్తే మంచిది. స్పెక్యులేషన్లు, ఆర్థిక హామీలు మంచివికావు. మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4వ పాదం; పుష్య; ఆశ్లేషలు)



వారాంతములో ప్రయాణాలు; ఖర్చులు పెరగడం జరుగుతుంది. అన్ని రంగాలలో ఆర్థికముగా బాగుగా ఉంటుంది. కాని క్రొత్త పెట్టబడులు పెట్టవచ్చును. వార ప్రారంభములో పనులు అనుకూలిస్తాయి, మిత్రుల సాధికారుల సహాయ ముంటుంది. క్రొత్త పరిచయాలు, బంధుమిత్రుల రాకపోకలు, సాంస్కృతిక రంగాలలో పాల్గొనడం, గౌరవము పొగుంటుంది. ఆప్త బంధువులకు అనారోగ్యం కలుగవచ్చును.

సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1పాదం)



అన్ని రంగాల జీవనము కలవారికి సామాన్య ఆదాయము ఎక్కువ క్రమ ఉంటుంది. ఇతరుల తోడ్పాటుతో పనులు సాధించు కొనవచ్చు. కుటుంబ సౌఖ్యము, రావలసిన బాకీలు కొంత లభించును, మంచి వార్తలు వినడం, పిల్లల విద్యా ఉద్యోగ సౌఖ్యము బాగుంటుంది. స్థిరాస్తుల, వాహనముల కొనుగోలు; నూతన వస్త్రములు కొనడం వంటి పనులకు అనుకూలత సహాయం లభిస్తుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2పాదాలు)



వారము మొదట్లో ఆరోగ్య లోపము, ఆందోళన, అనవసరముగా చేతిలు ఏర్పడగలవు. వారాంతములో బిరుగ వలసిన సొంత పనులు అనుకూలముగా గలవు. వృత్తి వ్యాపార, వ్యవసాయ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

రంగాలలో జీవనము కలవారికి ఆదాయ ముంటుంది. స్పెక్యులేషన్లు, వ్యాపార పెట్టుబడులు పెట్టడం మంచిది. ఆత్మీయుల వలన మాటలు పడటం, తొందరపాటు నిర్ణయములు చేయవలసి వస్తుంది.

తుల

(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)



ఈ రాశి వారికి ఆదాయము బాగుండును. వ్యాపార వ్యవసాయ విస్తరణ ప్రయత్నములు అనుకూలించును. బిడ్డల సంబంధమగు సమస్యలు బాధలు కలుగును. బంధుమిత్రుల అనారోగ్య వార్త, పనులు ఆలస్యమగుట, ఉద్యోగులకు సమస్యలు శ్రమ పెరుగును. మాటపడలసి వచ్చును. డబ్బులున్నను ఒక్కొక్కసారి అవసరమునకు బుణము చేయవలసి వచ్చును. సమస్యలు రాజీ చేసికొనుట మేలు

వృశ్చికం

(విశాఖ 4పాదం; అనూరాధ; జ్యేష్ఠ)



వ్యవసాయ, వ్యాపార వృత్తి జీవనము కలవారికి ఆదాయము రాణింపు బాగుండును. కుటుంబ సమస్యలుగాని, పాత వ్యవహారములు గాని తలయెత్త గలవు. బంధువుల రాకపోకలు పెరుగును. ఇతరుల సహాయముతో వారాంతమున సమస్యలు వాయిదా పడగలవు. కళా సాంస్కృతిక కార్యములలో పాల్గొనుట బిడ్డల విద్యాభివృద్ధి, ఉద్యోగ లాభము కలుగవచ్చును. అధికారుల తోడ్పాటు ఉద్యోగుల కుంటుంది.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1పాదం)



తీపి పనులందు శ్రద్ధ అధిక తీరును ప్రదర్శిస్తారు. ఈ రాశి వారికి అర్థకముగా బాగుంటుంది. తోటా లోను పెట్టుబడుల కోసం ఖర్చులు పెట్టడం, మీతకి వస్తువులు కొనడం జరుగు తుంది. ఆరోగ్యము తృప్తి కరముగా ఉండదు. పేపాకార్యక్రమాలలో పాల్గొనటం, పనులను ఇతరుల తోడ్పాటుతో వెరవేర్చు కొంటారు. ఆందోళనకరముగు వార్తలు వినవచ్చు. స్పెక్యులేషన్లు ధనము లివ్వడం మంచిది కాదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణం; ధనిష్ఠ 1,2పాదాలు)



ఖర్చులు పెరిగి చాకు కలిగించ వచ్చును. పిల్లల విద్యాభివృద్ధి గాని, వివాహ ఉద్యోగ ప్రయత్నాలుగాని ఆశాజనకంగా ఉండవు. స్థిరాస్తుల పరిష్కారాలు, గృహ భూములు కొని ప్రయత్నాలు మెరికలడతాయి. ఆరోగ్యము కూడా తృప్తికరముగా ఉండదు. ఉద్యోగ, వ్యవహారాలలో ఎదురు దెబ్బలు తగులగలవు. బాధ్యత లేని ఖర్చులు; ముందు చూపులేని పనులవల్ల ఇబ్బంది పడతారు. ఆదాయము సామాన్యము.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)



ఈ రాశి వారికి ఈ వారం అహం ఎక్కువ ఆలోచన ఆచరణ తక్కువ కుటుంబ సభ్యుల అనారోగ్యము, అప్రియ వార్తలు వినడం, పనులు ఆలస్యము కావడం జరుగుతుంది. కార్యనిర్వహణలో పొరపాట్లు జరుగగలవు. వ్యాపార వృత్తి జీవనము కలవారికి సామాన్య ఆదాయము. స్పెక్యులేషన్లు క్రొత్త పెట్టబడులు వద్దని సలహా. పూర్వం చేసిన పనుల ఫలితాలు ఇప్పుడు కొన్ని అనుభవించవలసి రావచ్చును.

మీనం

(పూర్వాభాద్ర 4వపాదం; ఉత్తరాభాద్ర; రేవతి)



ఈ రాశి వారికి ఆర్థికముగా బాగుంటుంది. కార్యనిర్వహణలో తెలివితేటలు లేకున్నా ప్రక్కవారి సహాయంతో పనులు నెరవేరుస్తారు. గౌరవ మర్యాదలు, గృహ భూముల నుండి ఆదాయం బాగుంటుంది. బాకీలు కొంత లభిస్తాయి. కుటుంబ సౌఖ్యము పిల్లల విద్యా వృద్ధి చక్కగ ఉంటుంది. బంధువుల రాకపోకలు ఆత్మీయుల అనారోగ్యం కొద్ది బాధను కలిగిస్తాయి. వారాంతంలో చిన్న తగాదాలు ఎవరితోనైన పెట్టుకొనగలరు.

50ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

పద్దరు పోతూ, మా యాఫీసుకు గూడ వచ్చింది. అసలు చీబుదులు ఇవ్వడానికి కమీషనరుకు అధికార ముందా?

కేసరి చిత్రనాలు

2వ తేది సభ జరిగింది. వైతు కాంగ్రెసు చవుదరి, రెడ్డి, రోశయ్య గార్లు పెద్దగా మాట్లాడిరి – నాగయ్య

ఇనమడుగు

నత్యానందా వధూత స్వాముల యాజమాన్యాన రమణ జయంతి [illegible] ఆఫీసులో 98 శేర్ల బస్తా 14 రూ. చెప్పున ఇస్తారట.

బొమ్మిరెడ్డిపల్లె

2వ తేది సభ జరిగింది. వైతు కాంగ్రెసు చవుదరి, రెడ్డి, రోశయ్య గార్లు పెద్దగా మాట్లాడిరి – నాగయ్య

ఇనమడుగు

నత్యానందా వధూత స్వాముల యాజమాన్యాన రమణ జయంతి మహోత్సవం అనందంగా జరిగింది – శివారెడ్డి

రాపూరు

ఆ బోర్డులకు ఈ బోర్డులకు ప్రాకు లాడతారే గాని ఈ వర్షాలకు, వెల్లువలకు తగిలిన దెబ్బలు ఎట్లా మానుపు కొందామా అని ఒక పెద్ద మనిషయినా అనుకోడు గదయ్యా! విలేజి కమిటి యిట్ట బొయ్యిందయ్యా? – చేలోమనిషి

ఇంత చెత్త చిత్రం ముత్యాలసుబ్బయ్యైనా తీసింది?

హిట్లర్

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

"హిట్లర్" చిత్రంలో చిరంజీవి నటన డాన్సులు, ఫైటింగులు తప్ప చూడతగ్గవి, చెప్పుకోతగ్గవి మరేమీలేవు. హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రసిద్ధికెక్కిన జర్మన్ దేశపు నియంత. ఈ చిత్రానికి ఆయన పేరుపెట్టుకొన్నారే కాని, ఆయనకూ ఈ చిత్రానికీ ఏ సంబంధమూ లేదు. ఈ చిత్రంలోని హీరో పాత్ర మాధవరావుకు ముక్కోపి తనం వుండడం వల్ల ఆ పాత్రకు "హిట్లర్"అని "నికనేం" పెట్టారు. అయితే హిట్లర్ ముక్కోపి అని ఆ నిర్మాత ఏ చరిత్ర పాఠంలో చదివాడో మనకైతే తెలియదు. ఈ మాధవరావు పాత్రను చిరంజీవి పోషించాడు.

హీరో మాధవరావు పాత్రలు, రెండూ హిట్లర్ పరువు తీశాయి.

మాధవరావు పాత్ర చెల్లెళ్ల సెంటిమెంటు ప్రధానంగా సాగుతుంది. అయినా చిత్రంలోని కథలాగే ఈ పాత్ర పరిధి గూడా తక్కువ. బరువు ఇంకా తక్కువ. ఈ పాత్రకు చిత్రం మొదటి భాగంలో వున్న బరువు, బాధ్యతలు రెండవ భాగంలో సడలి పోతాయి. తన అయిదుగురు చెల్లెళ్లను ప్రాణప్రదంగా చూచుకోవటం ఈ పాత్ర ధ్యేయం. చెల్లెళ్లను విపరీతంగా అభిమానించటం, ఆదరించటమే కాదు - వారి రక్షణ కోసం, వారి క్షేమం కోసం తన ప్రాణాలను సైతం అర్పించ సిద్ధపడే పాత్ర ఇది. అలాంటి అన్నను చెల్లెళ్లు, తమలో ఒకరి పెళ్లి విషయంలో విభేధించి దూరం కావటంతో ఆ పాత్ర సెంటిమెంటు పూర్తిగా దెబ్బతిని, ఆపాత్ర ఊహించని విధంగా బలహీనపడి పోయింది. ఇది చిత్రం రెండవ భాగంలో జరుగుతుంది. ఆ పాత్రకు రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, బాబూమోహన్ వగైరా హాస్యనటులను అతికించటం వల్ల కూడా పాత్ర ఔచిత్యం దెబ్బతిని పోయింది. బాల కార్మికుడుగా జీవితం ప్రారంభించిన మాధవ రావు లక్షాధికారిగా, ఊరికి పెద్దగా ఎదిగిన విధానం చూపటంలోనూ వెలితి కనిపిస్తుంది. తండ్రికి దూరమైన తన ఐదుగురు చెల్లెళ్లు పెళ్ళీడుకు ఎదిగిన వారి పెళ్లి ప్రయత్నాలు చెయ్యక పోవటం. తను మాత్రం శృంగార ధోరణిలో హీరోయిన్ (రంభ)తో డ్యాన్సులు చేస్తూ తిరగటం. ఇవన్నీ ఆ హీరో పాత్ర పట్టును దిగజార్చాయి. చిత్రం చివరన కృష్ణమూర్తి, రామిరెడ్డి, ప్రకాష్‌రాజ్, పొన్నాంబళం పోషించిన విలన్ పాత్రలతో ఫైటింగులు చేస్తాడు మాధవరావు; చిరంజీవి చేసిన మెరుగైన ఫైటింగుల వల్ల ఆ సన్నివేశాలు మాత్రం ప్రేక్షకులను ఆకర్షిస్తాయి.

హీరో మాధవరావు తండ్రి ఒక మగబిడ్డను, ఐదుగురు ఆడపిల్లలను కని, వారిని గాలికివదిలేసి, భార్య చనిపోయిన తర్వాత మరో పెళ్లి చేసుకుంటాడు. లారీ డ్రైవరుగా లారీని అడ్డదిడ్డంగా నడుపుతూ, వెళ్లేవారి మీదికి ఎక్కించటం, అక్కడక్కడా ఉద్రేకం చూపటం వంటి సంఘటనల వల్ల ఇది హాస్య పాత్రో, గంభీరమైన పాత్రో అర్థం కాక నిరర్థకంగా సాగుతుంది. బహుముఖ ప్రజ్ఞావంతుడైన దాసరి నారాయణరావు ఇలాంటి అస్తవ్యస్తమైన పాత్రలో నటించేందుకు ఎలా అంగీకరించాడా అనిపిస్తుంది.

ఈ చిత్రంలో ఏ పాత్రా సరిగ్గా అమరలేదు. ప్రతి సన్నివేశంలోనూ అసంపూర్ణత గోచరిస్తుంది. అనవసరమైన పాత్రలు, అసంబద్ధమైన సన్నివేశాలు, అపహాస్యంతో కూడిన హాస్యం కథనాన్ని కుంటుపరుస్తాయి.

కోటి సంగీతం సంతృప్తి కరంగా లేదు. వినతగ్గ పాట ఏదీలేదు. ఎల్.బి. శ్రీరాం మాటలు కొన్నిచోట్ల పరవాలేదు. దత్తు ఫోటోగ్రఫీ బాగుంది. ఆణిముత్యాల్లాంటి చిత్రాలు రూపొందించగల దర్శకుడు ముత్యాల సుబ్బయ్య ఇలాంటి ముదనష్టపు చిత్రాలు గూడా నిర్మించగల సమర్థుడని ఈ చిత్రం రుజువు చేసింది.

ఒక మళయాళ చిత్రాన్ని ఆధారం చేసుకొని తెలుగులో దీన్ని నిర్మించారట. స్వంత కథ కుడా ప్రాసుకోలేని భావదారిద్ర్యంతో దర్శక, నిర్మాతలు సతమతమైనన్ని రోజులూ - వారి నుంచి చెత్త తప్ప మంచివి ఆశించటం వ్యర్థం.

సినిమా

9వ పేజీ కొరవ

ఆ పరుడు కారులో వస్తుంటే, ఒక లారీ ఢీకొంది. ఆయన అక్కడికక్కడే అసువులు బాశాడు," అంది కాజోల్.

పేర్లు మార్చే దర్శకుడు

"నేను తమిళ నటిని; నా అసలు పేరు సెన్బగం; నన్ను "తాళి" చిత్రంలో పరిచయం చేస్తూ నా పేరును స్నేహగా మార్చారు డైరెక్టర్ ఇ.వి.వి. సత్యనారాయణ; తమిళ నటి శివరంజని పేరును "ఊహ"గా మార్చింది కూడా ఆయనే," అంది స్నేహ.

కేసెట్ కంపెనీలు

సినిమాలు ఎలా నడిచినా, ముందుగా విడుదల చేసే వాటి కేసెట్ల విక్రయం బేరుగా ఉండడంతో చాలా మంది నిర్మాతలు తామే స్వయంగా కేసెట్లు తయారు చేయడానికి పునుకొంటున్నారు. కాని, వీళ్లు కేసెట్ల వాణ్యత మీద దృష్టిని కేంద్రీకరించడం లేదు. కాని, ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా, ఎ.ఆర్. రెహమాన్‌లు మాత్రం తాము సంగీతమిచ్చే చిత్రాల కేసెట్లు సుప్రసిద్ధ సంస్థలకి ఇచ్చేలా జాగ్రత్త పడుతుంటారు.

అక్కినేనికి సచ్చని చిత్రం

పాత్ర సచ్చకుండానే అక్కినేని నాగేశ్వరరావు ఒప్పుకున్నది ఒకే ఒక చిత్రం; అది "సువర్ణసుందరి". ఆ విషయం ఆ చిత్ర నిర్మాత ఆది నారాయణరావుకు, నాయిక అంజలీదేవికి అప్పుడే స్పష్టంగా తెలియ జేశారు కూడా! నిజానికి ఆ చిత్రంలో తన నటనా కౌశలాన్ని ప్రదర్శించేందుకు ఆయనకి మాత్రం అవకాశం లేదు. కాని, ఆ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించింది. రజతోత్సవం కూడా జరిపించింది. "వాళ్ళు కాకుండా మరొకరు అటువంటి వేషం వెయ్యమని కోరివుంటే, ఖచ్చితంగా తిరస్కరించి ఉండేవాడ్ని," అని ఇప్పుడు చెప్తుంటారు ఎ.ఎన్.ఆర్.

"పెళ్ళి"

పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరీ - అన్న వైఖరి ప్రెస్ మీట్‌లకూ ప్రాకడంతో వాటిలోనూ ఏ మాత్రం వైవిధ్యం ఉండడం లేదు. దర్శక, నిర్మాతలు అరిగి పోయిన పాత గ్రామ్‌ఫోన్ రికార్డ్ వంటి మాటలనే మళ్ళీ మళ్లీ వినిపిస్తున్నారు. మొన్నీక ప్రెస్ మీట్‌లో" ఇద్దరి మనసుల కలయికే పెళ్ళి" అని ఏదో పరమ సత్యాన్ని వెలిబుచ్చినట్టు సెలవిచ్చారు డైరెక్టర్ కోడి రామకృష్ణ! "పెళ్ళి" చిత్రంలో నవీన్, మహేశ్వరి, పృథ్వి, మల్లికార్జునరావు, గిరిబాబు, బ్రహ్మానందం, అశోక్‌కుమార్, సుజాత, కోవైసరళ నటిస్తున్నారు. మాటలు: సత్యమూర్తి. సంగీతం: ఎన్.ఎ. రాజ్‌కుమార్.

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్"లో రోజా

ఆర్.కె. సెల్వమణి దర్శకత్వం వహించి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" చిత్రంలో శరత్ కుమార్ సరసన రోజా నాయిక. ప్రముఖ హిందీ తారలు షబ్నా ఆజ్మీ, అనుపమ ఖేర్‌లు కూడా ఉన్న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో తయారౌతుంది. ప్రారంభోత్సవానికి నటి నగ్మా విచ్చేయడానికి కారణం; ఇప్పటికే వివాహితుడైన శరత్ కుమార్‌ను పెండ్లి చేసుకొని, మద్రాసు లోనే స్థిర నివాసం ఏర్పర్చు కోవాలని నిర్ణయించు కోవడం! వీళ్ళిద్దరూ "రహస్య పోలీస్" చిత్రంలో నాయికా నాయకులుగా నటించే టప్పుడే బాగా చనువుగా ఉండేవారట. ఆ చనువు ప్రేమగా ముదిరి ఇప్పుడు పెళ్ళి చేసుకోవడం దాకా వచ్చింది!

రాయి తురాయి

8వ పేజీ కొరవ

అహింస పనిచెయ్యి నట్లయితే హింసకు సిద్ధమంటున్నాడు కవి. తోక తొక్కితే ప్రణయం ప్రళయ మవుతుంది.

"పోనిర్గ్ర హస్తాలతో వస్తాను
నా శిరోజాలను తాకగలవా?
ప్రేయసి ఒడిలో కూడా విశ్రమించని
శ్యాంపన్‌ని నేను; ఒక్కొక్క
ముంగురులో
వెయ్యోళ్ల తలపుల్ని దాచాను.

ఇంతకూ, శాంపన్ నిర్మితుడు కావడానికి హేతువు కామమా, క్రోధమా? ఏదైనా ఒకటి - ఇవి రెండూ సైదోళ్లు; "కామాద్భవతి క్రోధః" ఇంతకు మించిన వివరణ వద్దు. ఇక్కడ నుంచే కవిత్వం పల్టునై ఎక్కిరింత పెల్చనైంది. భావ పునరుక్తులు బరాబరలు చేశాయి.

"ఇప్పుడే శిలువ దిగివచ్చిన
నెలవంకను నేను
రెండు అరచేతుల్లోనూ, రెండు
పాలపుంతల్ని తప్ప
వేరే ఆయుధాన్ని ధరించను
ప్రేమ కయినా యుద్ధానికైనా
చేతులు కలపాల్సిందే
పంటిని నూరలేని వాడు, అంటురోగం
నటిస్తాడు".

అక్షరాలు మారాయి; భావాలు ముందటివే - వేషం మార్చుకొని వెనక్కి వచ్చాయి.

"పల్లెంలో ప్రవక్తల రాయబారం
నడపదు
అయి దూర్‌మ్మడు, దొంగ బాణం
వెయ్యదు
బొడ్డుగుట్టు లాగదు
పొద్దు పొడిచీ పొడవగానే
పావురంతో మాత్రమే యుద్ధ సందేశం
పంపుతుంది".

కడపటి పాదంలోని విరోధాభాస భావ పునరుక్తి. బైబిల్ లోని "జాన్‌ది బాప్టిస్టు, భారతం, రామాయణం అన్నీ కవి దృష్టిలో పరిహాస భాజనాలే. నోరుమాట్లాడు తుంటే నోసలు ఎక్కిరిస్తుందంటారే - అద్దాని చందమే.

"ఓనా ప్రియ శత్రువా
యుద్ధమంటే కొక్కొండ పలుకుకాదు
కిన్నెరసాని కులుకు కాదు
కృష్ణపక్షం వలపుకాదు
యుద్ధమొక తలకిందుల తపస్సు
గబ్బిలం మనస్సు.

బాపువా కవికి ప్రశంస. విశ్వనాథ, దేవులపల్లి, కొక్కొండలకు అభిశంస.

"సిగ్గును జయించిన ఏధెనువనం
సగ్గు మైదానం, కన్నీళ్ల కుంభవృష్టి
ఒకానొక ఖడ్గసృష్టి.

ఏధెను వనం సిగ్గును జయించిందా? కాక సిగ్గే ఆడం ఈవ్‌లను జయించిందా?

"ఒక్కకలంతోనే వెయ్యి పొట్టలు
చీల్చిన వాణ్ణి
అగ్రవర్ణత్వంలో ఆత్మ వున్న అక్షరం
ఒక్కటి దొరికినా చెప్పండి
అష్ట సన్యాసం చేస్తాను".

ఒక్కకలంతో వెయ్యి పుస్తకాల పుటలు చీల్చిచూచిన కవికి చరిత్ర తెలియదని ఎట్లా అనగలం? అయితే, వల్లు తెలియని పూనకం వల్ల కళ్లు మూసుకొని పోవడం ఖాయం. సిపమెక్కిన పలవరింతలో తలపోతకు తావుండదు. కౌశికుడు బ్రాహ్మణ్య; దళితుడైన ధర్మ వ్యాధుడి దగ్గర ఉపదేశం తీసుకొన్నాడు.

కులభేదాలను ఖండించిన తైవుల్లో ఆగ్రవర్ణాల వారు లేరా? ఆదిశంకరుడు - తొలుత తొలగి పొమ్మన్నా, కరుకు, "చండాలోపి మమగురూ" అనలేదా? విశిష్టాద్వైత ప్రవక్త రామానుజాచార్యుల శిష్యులు - పన్నిద్దరాళ్వారులూ శూద్రులే; వాళ్లలో ఆరుమంది పంచములని చరిత్ర పాఠం. తిరుపతి వెంకట కవులు జాషువాగారి కాలికి గండపెండేరం తొడగడం - ఇవన్నీ 'ఆత్మవున్న అక్ష"రాలు కావన్నమాట.

అస్పృశ్యత విషయంగా సైంధవం పోషించిన సైంధవ పాత్రను కాదనటం లేదు. అయినా, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, దయానంద సరస్వతి కులభేదాలు కొరగాని పని చెవిలో ఇల్లుగట్టుకొని శతపోరి చెప్పారే. ఎంతో మంది మహాత్ములు ఎన్ని విధాలుగా చెప్పినా, చెక్కుచెదరని కులవ్యవస్థ, ఇప్పుడు దళితోద్యమంలో దగ్గమై పోతుందా? ఆర్థిక పరమైన మిట్టపల్లాలు చక్కబడకనే, సాంఘిక న్యాయం సమకూడు తుందా? ఎవరి సమ్మకం వాళ్లది.

సతీష్ చందర్ నిస్సంశయంగా మంచికవి; చాలామంచి కవి. కానీ, కవికి అవసరమైంది ఆగ్రహం కాదు; సంయమనంతో కూడిన ఆవేశం. హృదయ దౌర్బల్యాన్ని లెస్సగా దండించి దారికి తెచ్చే సామర్థ్యం ఒక్కబుద్ధికి మాత్రమే ఉంది. అస్తసన్యాసం చెయ్యనవసరం లేదు. పర్యాలోచించ గల్గితేచాలు.

జిల్లా వార్తలు

5వ పేజీ కొరవ

తిరిగొచ్చి సంతకం పెడతానని వైలెక్కారు. ఆయన కోసం కాచుకొని కూర్చొని ఉన్నారు. అత్తమీద కోపం దుత్త మీద చూపించినట్లు ఈ కేసు విషయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకొన్న అసిస్టెంట్ కమిషనర్‌ను ఏమీ చేయలేక, సబ్ ఇన్‌స్పెక్టర్లను బలిపశువులు చేయబోతున్నాడు మంత్రి పరసా రత్నం. మద్య నిషేధం పట్ల గూడూరు డివిజన్‌లోని ఎమ్మెల్యేలకు, మంత్రికి ఉన్న చిత్తశుద్ధిని మహిళలు గమనించి తగిన శాస్తి చేయాల్సి నట్లుంది.

షేర్ మార్కెట్

2వ పేజీ కొరవ

మార్కెట్‌ను తన కీలుబొమ్మగా మార్చి, ఆడించిన చరిత్ర ఇప్పటికీ అందరికీ గ! అందువల్లే ఆయన రాకపట్ల త్తగా వుండాలని నెచి అన్ని స్టాక్ ఎక్ఛేంజిలకూ హెచ్చరికలు పంపింది. హర్షద్ మెహతా రంగంలో వుంటే షేర్ల ధరలు అపరిమితంగా పెరుగుతాయని చిన్న ఇన్వెస్టర్ల ఆశ. అయితే అదే సమయంలో అతడి బాద ప్రతిభకు మూహించని నష్టం ఎదురయ్యే ప్రమాదమూ వుందని గుర్తుంచు కోవాలి.

"రెండు నెలల్లో వూడిపోయేవాడ్ని - నన్నెందుకయ్యా అడుగుతారు?"

పొందారని వివరించారాయన. అభివృద్ధి చెందిన దేశాలు నిరుపయోగమైన, పనికిరాని, హానికరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక విజ్ఞానం వేగంగా విస్తరించడం వల్ల నిరుద్యోగం పెరిగి పోవడమే గాక, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానానికి తగిన పరిజ్ఞానం సముపార్జించుకొన్న వారు దొరకడమూ కష్టమను తుందని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. చెన్నైకి చెందిన ప్రొఫెసర్ కె.వి.ఎస్. రావు కూడా ఈ సభలో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఎ. జగదీష్ తొలుత స్వాగతం చెప్పి, చివరన వందనాలు చెల్లించారు.

డిసిసి పీఠంపై ఇకరెండు నెలలే: సంజీవరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసినవారిలో అధికారులను శాసించి సనిచేయించ గల సత్తా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఒక్కడికే ఉండేదని డిసిసి అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి చెప్పారు. 12 తేది ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన చెన్నారెడ్డి గారి సంస్మరణ సభలో మాట్లాడుతూ - చెన్నారెడ్డి మంచి పరిపాలనా దక్షుడని ప్రశంసించారు. చెన్నారెడ్డికి రామ భక్తహనుమాన్ అనదగిన కోటంరెడ్డి విజయకుమార్ రెడ్డి ఈ సభను ఏర్పాటు చేశారు. మాజీ విప్ సివి శేషారెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టి రెండుసార్లురాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత చెన్నారెడ్డిదనిచెప్పారు. మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలను సమర్థవంతంగా నడిపిన సమరశీలిగా చెన్నారెడ్డిని అభివర్ణించారు. కోటంరెడ్డి

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను కూడా ఇంటికి పంపిన ఘనత చెన్నారెడ్డికే దక్కిందన్నారు. సభలో మాజీ ఎమ్మెల్యే కె.వి. సుబ్బారెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు మధుసూదన్, సరోజనమ్మ, మునాఫ్, ఆషియా బేగం, భానుప్రసాద్ రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డిగారు, అది స్మశాన వైరాగ్యం బాపతేమో తెలియదు కాని, ఈ సభలో వేదాంత ధోరణిలో మాట్లాడారు. ఇందిరా భవన్‌లో చెన్నారెడ్డి ఫోటో పెట్టించమని కోటంరెడ్డి బ్రదర్స్ తనను కోరితే - "నన్నెందుకయ్యా అడుగుతారు; రెండు నెలలు పోతే నన్నే తీసేస్తారు ఈ పదవి నుంచి. నేనప్పుడు కె.వి. సుబ్బారెడ్డి మాదిరి మిగిలి పోతాను; ఈ రికమెండేషన్‌లు పని చేయవు" అన్నారాయన. ఎందుకో, ఈ వైరాగ్యం?

స్త్రీ పాత్ర పోషించడంలో రేబాల రమణదిట్ట!

రంగస్థలంపై ఒకపురుషుడు స్త్రీ పాత్ర పోషించి మన్ననలు పొందడం సామాన్యమైన విషయం కాదని; ఈ విషయంలో రేబాల రమణ గొప్ప తనాన్ని వర్ణించను మాటలు చాలవని ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు 11తేది టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడారు. రమణ మరణం రంగస్థలానికి తీరని లోటన్నారాయన. ఆచార్య పిసిరెడ్డి, కొండా బలరామిరెడ్డి, సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యుడు టి.పి. భానురాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. రామచంద్రయ్య, బీ.సి నాయకుడు ఆచార్య ఆదిత్య తదితరులు సభలో మాట్లాడారు. కళా కేంద్ర కార్యదర్శి ఉన్నం బసవయ్య సభకు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ పరిశోధనా స్థానంలో కిసాన్ మేళా

నెల్లూరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఆగస్టు 23,24తేదీల్లో కిసాన్ మేళా జరుగనున్నది. వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాను ఐదు శాఖల మంత్రి కోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభిస్తారు. ఎమ్పీ పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే టి. రమేష్‌రెడ్డి తోపాటు వ్యవసాయ విద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రావు, డాక్టర్ సి. రాజారెడ్డి, కలెక్టర్ పాంబాలపరావు దీనిలో పాల్గొంటారు. వరి, వేరుశనగ, చెరకు, అపరాలు, మిరప, ఉద్యానవనాలు, చేపలు, రొయ్యల, పామాతిక అడవుల పెంపకంపై ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. రైతుల సందేహాలను ఈ మేళాలో శాస్త్రజ్ఞులు నివృత్తి చేస్తారు. రైతాంగం తమ పంటలను, వ్యవసాయ ప్రదర్శనలో ప్రదర్శించి బహుమతులు పొందవచ్చని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ పి. రాఘుపరెడ్డి తెలియ జేస్తున్నారు.

కళాకారులకు ఆర్థిక సహాయం

సంగీత సాహిత్య రంగాల్లో విశిష్ట సేవచేస్తూ ఆర్థికంగా వెనుకబడిన 9మంది పేద కళాకారులకు భోగి పండుగనాడు తమ స్వగృహం వద్ద డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆర్థిక సహాయాన్ని స్వయంగా అందించారు. ఈ సందర్భంగా కళాకారుల స్థితిగతులను తెలుసుకొని ధైర్యం చెప్పారాయన. సహాయాన్ని అందుకొన్న వారిలో లారీ యాక్సిడెంటులో కాలు పోగొట్టుకున్న మృదంగ విద్వాన్ మునిరత్నం, నాటక రచయిత ప్రకాశం, రంగస్థల నటుడు పోలిశెట్టి వెంకట, తోలుబొమ్మలాట కళాకారుడు చలపతిరావు, దర్శకుడు ప్రకాశరావు, సినీపోషకులు అంబటి వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రొటరియన్ కె.వి. రెడ్డి, స్వయంపాకుల శ్రీనివాసులు, పి. వెంకటేశ్వర్లు, పాయసం సుబ్రహ్మణ్యం, పెదగు రామకృష్ణ టి.వి. పరబ్రహ్మం పాల్గొన్నారు.

నెల్లూరు రైల్వే సమస్యల ప్రస్తావన!

విజయవాడ డివిజన్ రైల్వే పలహా సంఘం సభ్యుల సమావేశం 9తేది డి.ఆర్.ఎం. శ్యామ్‌కుమార్ అధ్యక్షతన విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు స్టేషన్‌కు సంబంధించిన పలు సమస్యల ప్రస్తావన వచ్చింది. రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపున ఉన్న గూడ్స్‌షెడ్‌లో టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఒకటవ నెంబరు ప్లాట్ ఫారంపై పూర్తిగా రూఫు వేయించాలని తీర్మానించారట. ఏప్రిల్‌లో జరిగే డివిజన్ సమావేశాన్ని తుపారి నెల్లూరులో ఏర్పాటు చేస్తారట.

తల్పగిరి కాలనీ క్లబ్‌పై దాడి

ఒక ప్రముఖ తెలుగు యువ నాయకుడు నిర్వహించే తల్పగిరి కాలనీలోని పేకాట క్లబ్బుపై ఎట్టకేలకు పోలీసులు తెగించి దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12మందిని అరెస్ట్ చేశారు.





శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం

రంగనాయకులపేట - నెల్లూరు - ఫోన్: 31156

-దాతలకు మనవి-

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజియ్యర్ స్వామి వారి ఆశీర్వాదముతో శ్రీ స్వామి వారి దేవస్థానములో ఈ క్రింది జీర్ణోద్ధరణ పనులు మరియు నూతన కళ్యాణ మంటపము నిర్మించుటకు 15.1.97తేదిన సంకల్పించటము జరిగినది.

1.	దేవస్థానములో శ్రీ స్వామివారి సన్నిధి చుట్టూ సాలహారము నిర్మించుట	2,50,000-00
2.	కళ్యాణ మంటప నిర్మాణమునకు	25,00,000-00
3.	తూర్పు రాజగోపురం జీర్ణోద్ధరణకు	15,00,000-00
4.	శ్రీ స్వామి వారి రధము రిపేరు	1,25,000-00
5.	పడమటి రాజగోపురం జీర్ణోద్ధరణ	7,00,000-00

పై సత్ సంకల్పమునకు ప్రధమ దాతగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజియ్యర్ స్వామి, సీతానగరం వారు రూ. 25,000.00 తన వంతు విరాళాన్ని ప్రకటించి జీర్ణోద్ధరణకు శ్రీకారం చుట్టారు. శ్రీ జియ్యర్ స్వామి వారి ప్రకటనతో స్పందించి శ్రీ గుమ్మడేల రమణయ్య గారు రూ. 10,116-00లు విరాళాన్ని ప్రకటించారు. కీ.శే. శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిగారు (Ex M.P.ఒంగోలు) కళ్యాణ మంటపము నిర్మాణమునకు కావలసిన మొత్తము స్టీలును విరాళముగా యిచ్చి యున్నారు. ఇంత పెద్ద మొత్తమును దేవస్థానం భరించుట ఎంత కష్టమో అందరికీ తెలిసినదే. శ్రీ రంగ భక్తులందరూ తమ తమ శక్తి కొలది ఉదారంగా భూరి విరాళములను అందించి శ్రీ స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకారము లందించ వలసిందిగా ఆస్తికులందరినీ ప్రార్థిస్తున్నాము.

భవదీయులు

G.T. నాయుడు
ఛైర్మన్

గుమ్మనేని ప్రభాకర్
కార్యనిర్వహణాధికారి

మరియు ధర్మకర్తల మండలి సభ్యులు